


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 348 | సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శనివారం 26 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-

## దీన్‌దయాళ్ ఆలోచనలే వికసిత్ భారత్‌కు దిక్సూచి : ప్రధాని మోదీ

- దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా మోదీ నివాళి
- వ్యక్తి ప్రగతి సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంతమని వెల్లడి
- అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనేదే అంత్యోదయ లక్ష్యమని వ్యాఖ్య



» 2

## యూపీ తయారీ బ్రహ్మోస్ క్షిపణులతో పాకిస్థాన్‌కు కంటి మీద కునుకు లేదు: అమిత్ షా

- అమేథీ ఏకే-203 రైఫిల్లు నక్సలైట్లను వణికిస్తు-న్నాయన్న అమిత్ షా
- నేరాల అడ్డా నుంచి రక్షణ ఉత్పత్తుల కేంద్రంగా మారిన యూపీ
- భారత్ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.లక్ష కోట్లు దాటింది
- దాదాపు 80 దేశాలకు రక్షణ పరికరాలు ఎగుమతి చేస్తున్న భారత్



» 2

## సీఎం రేవంత్ రెడ్డికి 'ఆర్యదాన్ మొహమ్మద్'

# ఉత్తమ ప్రజాసేవ అవార్డు

- కేరళలోని నీలంబూరులో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా అవార్డు
- తెలంగాణలో సంక్షేమ పథకాలకు గుర్తింపుగా ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వెల్లడి
- మతతత్వ శక్తులను వ్యతిరేకిం చడమే నిజమైన నివాళి అని పేర్కొన్న రేవంత్
- కేంద్ర ప్రభుత్వంపై ఓట్లు, పార్టీలు, నిధుల దొంగతనం అంటూ తీవ్ర విమర్శలు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ మొహమ్మద్ ఉత్తమ ప్రజాసేవ పురస్కారం-2026' అందుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేరళ మాజీ మంత్రి దివంగత ఆర్యదాన్ మొహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కేరళలోని నీలంబూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో రైతులు, బడుగు బలహీన వర్గాలు, సామాన్య ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ, ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్ ప్రకటించింది. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. ఎంపీ బెన్నీ బెహనాన్, కేరళ మంత్రి ఏపీ అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్పేట నారాయణన్ సభ్యులుగా ఉన్న జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.

» 2

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం..

- నేడు ఆవిష్కరించనున్న సీఎం రేవంత్



- హైదరాబాద్ గచ్చిబౌలిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు
- ఆయన జయంతి సందర్భంగా శనివారం ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- మన్మోహన్ సింగ్ దేశానికి, తెలంగాణకు చేసిన సేవలను స్మరించుకున్న మంత్రి పొన్నం
- ఆయన నాయకత్వంలోనే ఉపాధి హామీ, ఆర్టీఐ వంటి చట్టాలు వచ్చాయని వెల్లడి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. నగరంలోని ఐటీ కారిడార్ అయిన గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం (సెప్టెంబరు 26) ఆవిష్కరించనున్నారు.

» 2



## గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి

### ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

- హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం పూర్తి
- 69 అడుగుల పంచముఖ గణపతిగా దర్శనమిచ్చిన విగ్రహం
- క్రేన్ నంబర్ 4 వద్ద మధ్యాహ్నం 2.15 గంటలకు నిమజ్జనం
- పటిష్ఠ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన వేడుక

» 2

## ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

### మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

- అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ
- గతంలో పలుమార్లు ఓటు వేసిన వారిని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ
- సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్
- అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్



వివరాలు 2 లో

## హైదరాబాద్‌లో నకిలీ వైద్యుడి అరెస్ట్..

### లైంగిక సమస్యలకు కూడా వైద్యం!

- గోల్కొండలో నకిలీ వైద్యుడిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఇంటర్ అర్హతతోనే రోగులకు వైద్యం అందిస్తున్న వైనం
- తల్లి, సోదరుడితో కలిసి క్లినిక్ నిర్వహిస్తున్న యువకుడు
- లేబుల్స్ లేని మందులు ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం
- సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ అమాయకులను ఆకర్షిస్తున్నట్లు గుర్తింపు



» 2



## రూ.39 లక్షలకు బాలాపూర్ లడ్డూ..

- ముగిసిన బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం
- దక్కించుకున్న సామ ప్రణీత్ రెడ్డి
- ఈసారి వేలంలో 9 మంది
- పోటీపోటీగా పెరిగిన బిడ్లు
- లడ్డూను దక్కించుకుంటే అష్టైశ్వర్యాలు కలుగుతాయనే నమ్మకం

» 2



## బడా గణేశ్ శోభాయాత్ర

### - పోలీసులతో కలిసి స్టెప్పులేసిన దానం నాగేందర్

- ఖైరతాబాద్ గణేశ్ శోభాయాత్రలో డ్యాన్స్ చేసిన దానం నాగేందర్
- మహిళా కానిస్టేబుళ్లతో కలిసి స్టెప్పులేసిన వైనం
- 'ప్యారడైజ్' సినిమా పాటకు డ్యాన్స్ చేసి ఉత్సాహం పంచారు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో
- బడా గణేశ్ నిమజ్జన వేడుకల్లో చోటుచేసుకున్న ఘటన

» 2

## దేశంలో తగ్గుతున్న గ్యాస్ వాడకందార్ల సంఖ్య..!

- దేశంలో తొలిసారిగా తగ్గిన ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులు
- ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య 62 లక్షల కనెక్షన్ల తగ్గుదల
- అమెరికా-ఇరాన్ యుద్ధంతో దిగుమ తులపై తీవ్ర ప్రభావం
- కొత్త కనెక్షన్ల నిలిపివేత, ఆధార్‌తో నకిలీల ఏరివేత



**నేటి శుభోదయ, డెస్క్ :** దేశంలో గడిచిన దశాబ్ద కాలంలో తొలిసారిగా గృహ వినియోగ ఎల్పీజీ వినియోగదారుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మొదటి వారం మధ్య సుమారు 62 లక్షల యాక్టివ్ గ్యాస్ కనెక్షన్లు తగ్గినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో 333.9 మిలియన్లుగా ఉన్న వినియోగదారుల సంఖ్య, సెప్టెంబర్ నాటికి 327.7 మిలియన్లకు పడిపోయింది. పేద కుటుంబాల కోసం ఉద్దేశించిన ఉజ్వల పథకం లబ్ధిదారులు కూడా 6 లక్షల మేర తగ్గడం గమనార్హం. ఈ తగ్గుదలకు ప్రధాన కారణం అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణమేనని తెలుస్తోంది....

2

# దీన్‌దయాళ్ ఆలోచనలే వికసిత్ భారత్‌కు దిక్సూచి : ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి..** స్వదేశీ భావజాలంతో దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తే బీజేపీకి, తమ ప్రభుత్వాల నిర్ణయాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వ్యక్తి ప్రగతి సమాజం నుంచి వేరుగా కాకుండా, సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంత సారమని చెప్పారు. ప్రకృతిని దెబ్బతీయకుండా సమాజం పురోగమించేలా అభివృద్ధి నమూనా ఉండాలని ఆయన ఆలోచనలు చెబుతాయని వివరించారు. దీన్ దయాళ్ జయంతి సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరడమే అంత్యోదయ లక్ష్యమని మోదీ గుర్తు చేశారు. ఏకాత్మ మానవతావాదాన్ని వివరిస్తూ, వ్యక్తి ఎదుగుదలతో పాటు సమాజం, ప్రకృతి, దేశం మధ్య సమతుల్యత ఉండాలని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించారని ప్రధాని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక వృద్ధే అభివృద్ధి కాదని, అందులో సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కూడా భాగస్వామ్యం కావాలని ఆయన భావించినట్లు తెలిపారు. పేదల సంక్షేమం, సమాజంలోని అట్టడుగు వర్గాల సాధికారత, పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యమిస్తూ తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మోదీ వివరించారు. ఈ ఆలోచనల స్ఫూర్తితోనే సమగ్ర, అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా 'వికసిత్ భారత్' నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డికి 'ఆర్యదాన్ మొహమ్మద్'

# ఉత్తమ ప్రజాసేవ అవార్డు

**మొదటిపేజీ తరువాయి..** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మతతత్వ శక్తులను వ్యతిరేకించడమే ఆర్యదాన్ మొహమ్మద్‌కు అసలైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువత భవిష్యత్తును దొంగిలిస్తోందని విమర్శించిన ఆయన, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలని ప్రజలను కోరారు. రాహుల్ గాంధీ తదుపరి భారత ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే రాజకీయ పోరాటం "గాంధీ పరివార్", "సంఘ్ పరివార్" మధ్యే జరుగుతోందని ఆయన అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ మతం, కులం, ప్రాంతం, భాషల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ దేశం సంఘ్ పరివార్ వైపు ఉంటుందా లేక గాంధీ పరివార్ వైపు ఉంటుందా అనేది తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి

### - ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్‌లోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన వేడుకలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారి విగ్రహాన్ని వేలాది మంది భక్తుల జయజయధ్వానాల మధ్య హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఉదయం 9.30 గంటలకు ఖైరతాబాద్ నుంచి మహాగణపతి శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. యాత్ర ప్రారంభంలో దానం నాగేందర్ గణనాథుడి ఎదుట డ్యాన్స్ చేసి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలన్నీ మార్మోగాయి. ఈ శోభాయాత్ర సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకుంది. ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన క్రేన్ నంబర్ 4 వద్దకు విగ్రహాన్ని చేర్చిన అనంతరం, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2.15 గంటలకు భారీ క్రేన్ల సహాయంతో విగ్రహాన్ని సాగరంలో నిమజ్జనం చేశారు. తమ ఆరాధ్య దైవమైన గణనాథుడికి భక్తులు అశ్రునయనాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది.

## రూ.39 లక్షలకు బాలాపూర్ లడ్డూ..

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ వినాయక ఉత్సవాల్లో ఎంతో ప్రత్యేకమైన బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట ముగిసింది. ఈసారి లడ్డూకు భారీ ధర పలికింది. సాహెబ్‌నగర్‌కు చెందిన సామ ప్రణీత్ రెడ్డి రూ.39 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. దీంతో బాలాపూర్ లడ్డూ వేలంలో కొత్త రికార్డు నమోదైంది. ప్రతి ఏడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలంపై భక్తుల్లో భారీ ఆసక్తి ఉంటుంది. ఈసారి కూడా లడ్డూను దక్కించుకునేందుకు 9 మంది భక్తులు వేలంలో పాల్గొన్నారు. ఒకరిని మించి మరొకరు బిడ్ పెంచడంతో వేలం ఉత్కంఠగా సాగింది. చివరికి రూ.39 లక్షల వద్ద సామ ప్రణీత్ రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. లడ్డూను దక్కించుకున్న ప్రణీత్ రెడ్డిని ఉత్సవ నిర్వాహకులు, తోటి భక్తులు అభినందించారు. బాలాపూర్ గణేశుడి లడ్డూను దక్కించుకుంటే అష్టైశ్వర్యాలు కలుగుతాయనే నమ్మకం భక్తుల్లో ఉంది. దీంతో ప్రతి ఏడాది ఈ లడ్డూకు వేలంలో భారీ పోటీ నెలకొంటోంది.

# హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం..

### - నేడు ఆవిష్కరించనున్న సీఎం రేవంత్

**మొదటిపేజీ తరువాయి..** ఈ కార్యక్రమ ఏర్పాట్లను హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ విగ్రహం కేవలం ఒక స్మారక చిహ్నం కాదని, దేశ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ పోషించిన పాత్ర, ఆయన ఆర్థిక దార్శనికత, నిస్వార్థ ప్రజాసేవ, నిరాడంబర నాయకత్వ లక్షణాలను భవిష్యత్ తరాలకు గుర్తుచేసే ఒక శాశ్వత ప్రతీక అని ఆయన అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ పేరు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పొన్నం కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన ప్రారంభించిన సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులకు బాటలు వేశాయని గుర్తు చేశారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన హయాంలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం వంటివి అమల్లోకి వచ్చాయని తెలిపారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. 2009లో ప్రక్రియ ప్రారంభించాలని నాటి యూపీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నుంచి 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం చారిత్రాత్మక పాత్ర పోషించిందని ఆయన వివరించారు. రాష్ట్ర ఏర్పాటులో యూపీఏ ప్రభుత్వం, మన్మోహన్ సింగ్ పాత్రను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని ఆయన తెలిపారు. ప్రధానిగా మన్మోహన్ సింగ్ మార్గదర్శకత్వంలో ఎంపీగా పని చేయడం తన రాజకీయ జీవితంలో గర్వకారణమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# దేశంలో తగ్గుతున్న గ్యాస్ వాడకందార్ల సంఖ్య..!

**మొదటిపేజీ తరువాయి..**
ఈ తగ్గుదలకు ప్రధాన కారణం అమెరికా–ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణమేనని తెలుస్తోంది. ఈ ఉద్రిక్తతల కారణంగా గల్ఫ్ దేశాల నుంచి ఎల్పీజీ దిగుమతులకు ఆటంకం కలిగిం ది. భారత్ తన గ్యాస్ అవసరాల్లో దాదాపు 90 శాతం గల్ఫ్ నుంచే దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో, సరఫరా వ్యవస్థలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో చమురు మార్కెటింగ్ కంపెనీలు కొత్త గృహ వినియోగ ఎల్పీజీ కనెక్షన్ల జారీని నిలిపివేశాయి. అంతే కాకుండా, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ వెరిఫికేషన్ ద్వారా అధికారులు తనిఖీలను కఠినతరం చేశా రు. దీని ద్వారా వాడకం లో లేని కనెక్షన్లు, ఒకే కుటుంబంలో ఉన్న బహుళ కనెక్షన్లు, ఇప్పటికే పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వాడుతున్న ఇళ్లను గుర్తించి ఎల్పీజీ కనెక్షన్లను తొలగిస్తున్నారు. పీఎన్‌జీ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ప్రజలు ఆ కనెక్షన్లకు మారేలా ప్రభుత్వం ప్రోత్సహించడం కూడా ఈ తగ్గుదలకు మరో కారణం. ప్రాంతాల వారీగా పరిశీలిస్తే, అత్యధికంగా దక్షిణ భారతదేశంలో 26.3 లక్షల కనెక్షన్లు తగ్గాయి. ఆ తర్వాత పశ్చిమ, ఉత్తర భారత దేశాల్లోనూ ఈ ప్రభావం అధికంగా కనిపించింది. దశాబ్దాలుగా క్రమంగా పెరుగుతూ వచ్చిన ఎల్పీజీ వినియోగదారుల సంఖ్య ఇలా ఒక్కసారిగా తగ్గడం ఇదే మొదటిసారి.

## బడా గణేశ్ శోభాయాత్ర : పోలీసులతో కలిసి స్టెప్పులేసిన దానం నాగేందర్

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్‌లోని ప్రఖ్యాత ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన శోభాయాత్ర వైభవంగా సాగుతోంది. ఈ వేడుకల్లో భాగంగా దానం నాగేందర్ ఉత్సాహంగా నృత్యం చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శుక్రవారం వైభవంగా సాగుతున్న శోభాయాత్రలో ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. బందోబస్తు విధుల్లో ఉన్న కొందరు మహిళా కానిస్టేబుళ్లతో కలిసి దానం నాగేందర్ నృత్యం చేశారు. ఇటీవల విడుదలైన 'ప్యారడైజ్' చిత్రంలోని ఒక పాటకు ఆయన ఉత్సాహంగా స్టెప్పులు వేసి వేడుకల్లో జోష్ నింపారు. పండుగ వాతావరణంలో ఆయన చేసిన ఈ నృత్యం అక్కడ ఉన్న భక్తులను, చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దానం నాగేందర్ నృత్యంపై నెటిజన్లు విభిన్న రీతుల్లో స్పందిస్తున్నారు. కొందరు ఆయనలోని ఉత్సాహాన్ని ప్రశంసిస్తుండగా, మరి కొందరు ఈ అంశంపై రాజకీయ కోణంలో వ్యాఖ్యలు చేస్తున్నారు.

## యూపీ తయారీ బ్రహ్మోస్ క్షిపణులతో పాకిస్థాన్‌కు కంటి మీద కునుకు లేదు : అమిత్ షా

**మొదటిపేజీ తరువాయి..** ఉత్తరప్రదేశ్‌లో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులను మిగులుస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. దేశ రక్షణ ఉత్పత్తుల తయారీలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కీలక కేంద్రంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. గ్రేటర్ నోయిడాలో శుక్రవారం జరిగిన 'ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన' (యూపీఐటీఎస్)ను ప్రారంభించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యూపీ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా లక్నోలో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణుల గురించి అమిత్ షా ప్రత్యేకంగా ప్రస్తావించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా, అమేథీలో తయారవుతున్న ఏకే–203 అసాల్ట్ రైఫిళ్లు నక్సలైట్లు, ఉగ్రవాదులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్రంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల సమన్వయంతో, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఉత్తరప్రదేశ్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని అమిత్ షా ప్రశంసించారు. ఒకప్పుడు నేరాలు, వలసలకు నిలయంగా ఉన్న రాష్ట్రం, నేడు రక్షణ సామాగ్రి, వాహన శ్రేణి, వైద్య పరికరాల తయారీకి గమ్యస్థానంగా మారిందని కొనియాడారు. మెరుగైన శాంతిభద్రతల వల్లే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, 'ఒక జిల్లా–ఒక ఉత్పత్తి' పథకం అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని వివరించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 12 ఏళ్ల క్రితం ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం నేడు సత్ఫలితాలను ఇస్తోందని షా తెలిపారు. ప్రస్తుతం భారత్ రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 1 లక్ష కోట్లు దాటిందని, దాదాపు 80 దేశాలకు రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తోందని, ఇందులో యూపీ పాత్ర కీలకమని అన్నారు. లక్నోలోని బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీని 2025 మే నెలలో ప్రారంభించగా, తొలి బ్యాచ్ క్షిపణులను 2025 అక్టోబర్ లో విడుదల చేశారని ఆయన పేర్కొన్నారు.

## ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర.. మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

**మొదటిపేజీ తరువాయి..** అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసినట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేకపోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పుట్టిన పౌరులకు, గతంలో పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జనం అతిపెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్‌కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

## హైదరాబాద్‌లో నకిలీ వైద్యుడి అరెస్ట్.. లైంగిక సమస్యలకు కూడా వైద్యం!

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ నగరంలోని గోల్కొండలో వైద్య విద్యార్హత లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ, నకిలీ డాక్టర్‌గా చలామణి అవుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇంటర్మీడియట్ మాత్రమే చదివిన 23 ఏళ్ల అద్నాన్, తన కుటుంబ సభ్యులతో కలిసి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ మోసానికి పాల్పడినట్లు పోలీసులు తమ కథనంలో వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. గోల్కొండ ప్రాంతంలో అద్నాన్ అనే యువకుడు 'హిక్మా సెహత్ కేర్ సెంటర్' పేరుతో ఓ క్లినిక్‌ను నడుపుతున్నాడు. కేవలం ఇంటర్ (2018–2020) మాత్రమే పూర్తి చేసిన ఇతను, తన తల్లి సబా ఖాన్ (అలియాస్ మహమ్మది బేగం), సోదరుడు మహ్మద్ ఫైజాన్‌తో కలిసి తమను తాము వంశపారంపర్య హకీంలుగా (సాంప్రదాయ వైద్యులు) పరిచయం చేసుకున్నారు. లైంగిక సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులు, ఛాతీ నొప్పి, కిడ్నీ సంబంధిత నొప్పులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు వీరు చికిత్స అందిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. రోగులకు ప్రిస్క్రిప్షన్లు ఇవ్వడమే కాకుండా, ఎలాంటి లేబుల్స్ లేని, కేవలం మార్కర్‌తో కోడ్‌లు రాసిన మందులను ఇస్తూ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారని పోలీసులు తెలిపారు. విచారణలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి. అద్నాన్ 2023లో బీయూఎంఎస్ (యునాని) పూర్తి చేసిన డాక్టర్ మునార్వా బేగంతో పరిచయం పెంచుకున్నాడు. ఆమెకు నెలకు రూ.13,000 చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకుని, ఆమె పేరు మీద క్లినిక్‌ను నడపడం ప్రారంభించాడు. డాక్టర్ మునార్వా బేగం అప్పుడప్పుడు మాత్రమే క్లినిక్‌కు వచ్చి వెళ్తుండగా, అద్నాన్, అతని కుటుంబ సభ్యులే పూర్తిస్థాయిలో రోగులకు చికిత్స చేసేవారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, 'సాచ్ న్యూస్' వంటి మాధ్యమాల్లో తమ క్లినిక్‌కు విపరీతంగా ప్రచారం చేసుకుంటూ అమాయకులను ఆకర్షించేవారని పోలీసులు వివరించారు. క్లినిక్‌పై దాడి చేసిన పోలీసులు, పెద్ద మొత్తంలో లేబుల్స్ లేని మందుల పొట్లాలు, బాటిళ్లు, ప్రిస్క్రిప్షన్ పుస్తకాలు, ఫేస్‌బుక్ పేజీకి సంబంధించిన మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అద్నాన్‌ను అరెస్ట్ చేయగా, అతని తల్లి సబా ఖాన్, సోదరుడు ఫైజాన్ పరారీలో ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు. వారి కోసం గాలిస్తున్నామని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# 30 ఏళ్ల సంప్రదాయం... కమల ప్రసన్న నగర్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** శేర్లింగంపల్లి అసెంబ్లీ, వివేకానంద నగర్ డివిజన్, కమల ప్రసన్న నగర్ కాలనీలో శ్రీ కమల ప్రసన్న వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా జరుగుతున్న భారీ గణనాథుని నిమర్జనం కార్యక్రమం ఈసారి కూడా అంగరంగా, వైభవంగా జరిగింది. వినాయకుడి ఆశీస్సులతో పాటు భక్తి బృందంలోని ప్రతి ఒక్కరి భగవంతుని పట్ల ప్రేమ కూడా కార్యక్రమంలో కనిపించింది.శ్రీ కమల ప్రసన్న వినాయక భక్త బృందం కమిటీ అధ్యక్షుడు నాయకం రాజు ఆధ్వర్యంలో 9 రోజులు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజూ భక్తి ఉత్సాహం కాలనీ అంతా మారుమోగేలా చేసింది. గణపతి పూజతో మొదలైన ఆనందం గణనాథుని నిమర్జనం దినం వరకు కొనసాగి, ప్రతి భక్తుని ముఖాల్లో ఆనందం కనిపించింది.ఈ వేడుకల సందర్భంగా నిర్వహించిన నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. ముఖ్యంగా ఎస్ కో డాన్స్ ఫ్లోర్ విద్యార్థిని కుమారి నాయకోటి మేధాశ్రీ చేసిన ప్రదర్శన



అందరినీ ఆశ్చర్యపరిచింది. 8 ఏళ్ల చిన్నారి కూడా ఇంత అద్భుతంగా నాట్యం చేసిందని కాలనీ వాసులు చెప్పారు.ఇంకా ఈ కార్యక్రమంలో వినాయకుని మహాప్రసాదం లడ్డూ వేలంపాట కూడా జరిగింది. స్వామివారి లడ్డూని పల్లె మదన గోపాల్ రెడ్డి (డాడీ) 3,50,000/- రూపాయలకు దక్కించుకున్నారు. భక్తితో పాటు నిస్వార్థమైన మనసు కూడా ఇందులో కనిపించిందని ప్రజలు చర్చించుకున్నారు.ఈ వైభవమైన నిమర్జనంతో కాలనీకి గణనాథుని దయ, శాంతి, సంతోషం మరింత చేరాలని శ్రీ కమల ప్రసన్న వినాయక భక్త బృందం ప్రార్థిస్తోంది. భవిష్యత్తులో కూడా ఇలాగే అందరి హృదయాలను



వెలిగించేలా వేడుకలు కొనసాగించాలని కోరుకుంటున్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా రాజు కాలనీ వినాయక చవితి వేడుకలు

**కూకట్పల్లి, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలో వినాయక చవితి వేడుకలు కులమతాలకు అతీతంగా, మతసామరస్యానికి ప్రతీకగా ఘనంగా సాగుతున్నాయి. గణనాథుడిని కేవలం ఒక మతానికి పరిమితం చేయకుండా, సమాజంలోని అన్ని వర్గాలను ఏకం చేసే పవిత్ర పండుగగా స్థానిక ప్రజలు భావిస్తూ ఏటా ఐక్యతను చాటుతున్నారు.దుర్గ యూత్ ఆధ్వర్యంలో రాజు కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి స్థానిక ముస్లిం మైనారిటీ పెద్దలు తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందించారు. మండపం ఏర్పాటు మొదలుకొని భక్తులకు మంచినీరు, ప్రసాదాల పంపిణీ వరకు ప్రతి విషయంలోనూ ముస్లిం సోదరులు చురుగ్గా పాల్గొని.. కుల, మత, పేద, ధనిక అనే తేడాల్లేకుండా రక్షణ బాధ్యతలను సైతం భుజాన వేసుకుని సోదరభావాన్ని చాటుకుంటున్నారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకుడు మాక్బూల్ మాట్లాడుతూ... "మనమంతా ఒక్కటే. మానవత్వమే మన మతం. హిందూ, ముస్లింలమని వేర్వేరుగా చూడకుండా అందరూ సోదరభా



వంతో, ఐక్యతతో కలిసిమెలిసి జీవించాలి" అని ఆకాంక్షించారు.భాగస్వాములై, సేవాలత్పరత చూపిన ముస్లిం సోదరులను నిర్వాహకులు స్థానిక కాంగ్రెస్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, న్యాయవది ఎల్ఎస్ రావు సమక్షంలో శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గొప్పగోని శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున్, రూపాన్ని మధు, వెంకటేష్ గౌడ్ (ఎన్టిఆర్), మహంకాళి శ్రీనివాస్, రఫీక్, మహంకాళి సూరి, ఆంజనేయులు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి నిమజ్జనం.. సంప్రదాయ విన్యాసాలతో భక్తుల సందడి

**కేశంపేట, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ :** కేశంపేట మండల ఆర్య వైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించారు. నిమజ్జనంలో భాగంగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన కళాకారులు వీరభద్ర ప్రస్తావనను పోలిన వినాయక ప్రస్తావనతో పాటు పలు సంప్రదాయ విన్యాసాలను ప్రదర్శించి భక్తులను ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో సుమారు 1,000 కొబ్బరికాయలు, 100 గుమ్మడికాయలు, 500 నిమ్మకాయలను ఉపయోగించి భక్తుల తలలు, చేతులు, భుజాలపై ఉంచి పగలగొట్టడం, నుదిటి నుంచి మంటలు వెలువరించడం, నాలుకకు, చెవులకు శూలాలు గుచ్చుకోవడం వంటి పలు సంప్రదాయ విన్యాసాలను కళాకారులు ప్రదర్శించారు. దీంతో కార్యక్రమ ప్రాంగణంలో భక్తులు ఆసక్తిగా తిలకించారు.అనంతరం మట్టి గణపతి విగ్రహాన్ని సాధారణంగా నీటిలో నిమజ్జనం చేయకుండా, ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి సన్నిధానం వద్ద ప్రత్యేకంగా గుంత ఏర్పాటు చేశారు. అందులో విగ్రహాన్ని ఉంచి నీటిని పోసి శాస్త్రోక్తంగా కరిగించే విధంగా పర్యావరణహిత నిమజ్జనాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఎల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జెడ్పీటీసీ విశాల శ్రవణ్, కేశంపేట సర్పంచ్ బజ్జం సంతోష్–శ్రీశైలం, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వీరమళ్ళ సంతోష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణహితంగా నిమజ్జనం చేయడంతో పాటు, భక్తుల్లో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని



విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్ద వాల్గాట్ లో భక్తిశ్రద్ధలతో , అత్యంత వైభవంగా శ్రీ వినాయక నిమజ్జన శోభాయాత్ర

**నిజామాబాద్ రూరల్ సిరికొండ , సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** సిరికొండ మండలం పెద్ద వాల్గాట్ లో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిలిపిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నిమజ్జన శోభాయాత్ర అత్యంత భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య వైభవంగా నిర్వహించబడింది. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఉదయం నుంచే మండపం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లడ్డూ వేలం పాటను ఎంతో కోలాహలంగా నిర్వహించగా, భక్తులు పోటీపడి లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. సాయంత్రం ప్రారంభమైన శోభాయాత్రలో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మంగళ వాయిద్యాలు, తీన్మార్ డప్పు చప్పుళ్లు, కోలాటాలు, భజనల నడుమ యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున డ్యాన్సులు చేస్తూ "గణపతి బప్పా మోరియా" శరణు ఘోషలతో పెద్ద వాల్తేరు పుర వీధులను ఆధ్యాత్మిక శోభతో నింపేశారు. వీధుల వెంట భక్తులు స్వామివారికి నీరాజనాలు అర్పించారు.అనంతరం తీర ప్రాంతానికి (సాగర తీరానికి) చేరుకున్న శోభాయాత్ర, శాస్త్రోక్తంగా పూజాదికాలు పూర్తి చేసుకుని స్వామివారి విగ్రహాన్ని నిమజ్జనం చేయడంతో ఉత్సవాలు మంగళప్రదంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో



ఉత్సవ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, పరిసర ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఉద్యమకారుల ఐక్యత చాటేందుకు యాదగిరిగుట్టలో వార్షికోత్సవం -ఫోరం నాయకుడు లంబడి రాము



**షాబాద్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం, సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ సాధన, తెలంగాణ పునర్నిర్మాణం, అస్తిత్వ పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవాన్ని ఈ నెల 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్నట్లు ఫోరం నాయకుడు లంబడి రాము తెలిపారు.సెప్టెంబర్ 27 ఆదివారం ఉదయం 11 గంటలకు యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ (జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణం)లో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఉద్యమకారుల సమస్యలను ప్రధాన అజెండాగా ముందుకు తీసుకురావడంలో ఫోరం కీలక పాత్ర పోషించిందన్నారు. ఉద్యమకారుల అంశాలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చే ప్రక్రియలోనూ ఫోరం ముఖ్య భూమిక పోషించిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు కోసం ఫోరం నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ నాయకులు, ఉద్యమకారులు, ఉద్యమాభిమానులు పెద్ద సంఖ్యలో యాదగిరిగుట్టకు తరలివచ్చి ఫోరం 9వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# తిరుమల కాలనీలో ఘనంగా లడ్డూ వేలం

- **రూ.65 వేలకు లడ్డూను కైవసం చేసుకున్న మాజీ కౌన్సిలర్ జూపల్లి కౌసల్య శంకర్**



**షాద్‌నగర్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల కాలనీలో తిరుమల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న వినాయకుడి లడ్డూ వేలం ఘనంగా నిర్వహించారు.ఈ వేలంలో మొదటి లడ్డూను మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జూపల్లి కౌసల్య శంకర్ రూ.65,000లకు కైవసం చేసుకున్నారు. అనంతరం ఆమె కుమారుడు జూపల్లి సాయి నితిన్ తలపై లడ్డూను ఉంచి యూత్ సభ్యులు అందజేశారు.గణేష్ శోభాయాత్ర అనంతరం నిమజ్జనం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో తిరుమల యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# రేడియల్ రోడ్డు-2 బాధిత రైతులకు న్యాయం చేయాలి

- **రీ-సర్వే నిర్వహించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**



**షాబాద్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** షాబాద్ మండలం లోని సంకేపల్లిగూడ గ్రామ రైతులు రేడియల్ రోడ్డు–2 నిర్మాణం కోసం భూముల సేకరణతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి తెలిపారు.భూముల కొలతలు, సరిహద్దుల విషయంలో స్పష్టత లేకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సంకేపల్లిగూడ గ్రామ పరిధిలో భూములను సమగ్రంగా రీ–సర్వే చేయాలని కోరుతూ ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబును కలిసి రైతుల సమస్యలను వివరించారు.రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా క్షుణ్ణంగా పరిశీలించి రీ–సర్వే నిర్వహించాలని, భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మధుసూదన్ రెడ్డి కోరారు. రైతుల సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని వినతి

- సర్పంచ్, ఉపసర్పంచ్‌కు వినతిపత్రం అందజేసిన స్థానికులు



**బోనకల్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** బోనకల్ గ్రామంలోని చెన్న లక్ష్మాద్రి, మోర్ల వెంక టేశ్వర్లు ఇళ్ల సమీపంలో డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని స్థానికులు తెలిపారు. ఇళ్లలో విని యోగించిన నీటితో పాటు వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఇళ్ల ముందు నిలిచిపోతున్నాయని, దీంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమల బెడద పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పరిష్క రించి, నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం చెన్న లక్ష్మాద్రి, మోర్ల రాజేష్ బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెల్లాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ శ్రీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు



**హయత్ నగర్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** పండిట్ శ్రీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ గారి జయంతి సందర్భంగా బీజేపీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ గారి6 ఆధ్వర్యంలో కార్పొరేటర్ కార్యాలయం వద్ద, అలాగే హైకోర్ట్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మర్రి మధుసూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శారదా నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమాల్లో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పండిట్ శ్రీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలోని చివరి వరుసలో ఉన్న వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా ఆయన ప్రతిపాదించిన "అంత్యోదయ" భావనను స్మరించుకున్నారు.దేశ సమగ్ర అభివృద్ధి, స్వావలంబన, సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమం కోసం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, కార్యదర్శి సురేష్,కార్యవర్గ సభ్యులు నర్సింహా, సీనియర్ నాయకులు గోవింద చారి, జనార్దన్, బాలు, లక్ష్మణ్, విష్ణు చారి,మహిళా నాయకులు సైదమ్మా, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, అభిలాష్ గౌడ్, మరియు తది తరులు పాల్గొన్నారు.

# మన్సూరాబాద్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**మన్సూరాబాద్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** మురికి నీటిలో గణేశ విగ్రహాలను నిమజ్జనం చేయకూడదనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి ఆలోచన మేరకు మన్సూరాబాద్‌లో ప్రత్యేకంగా నీటి కుంటను ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. బోర్ల ద్వారా కుంటలోకి నీటిని సరఫరా చేయడంతో నిమజ్జన సమయంలో నీరు కలుషితం కాకుండా, పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఈ కుంట ఉపయోగపడుతోంది. మన్సూరాబాద్ తో పాటు నియోజక వర్గంలో ఇతర ప్రాంతాల్లో కూడా ఈ కుంటలను ఏర్పాటు చేశారు.ప్రతి ఏడాది ఈ కుంటలో వేలాది గణేశ విగ్రహాలను భక్తులు నిమజ్జనం చేస్తుండటంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పరిశీలించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, తూర్పాటి చిరంజీవి, జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్ గార్లు, తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** సిరికొండ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కింద మంజూరైన చెక్కులను గ్రామ నాయకులు, పాలకవర్గ సభ్యులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు.గ్రామానికి చెందిన పలువురు అనారోగ్య బాధితులకు ఈ చెక్కులు మంజూరయ్యాయి. లబ్ధిదారులు అవధూత రాములుకి ₹10,000, విశ్వ విజయకి ₹20,000, యశ్వ గంగుకి ₹7,000, అవధూత అర్చనకి ₹15,000, అలాగే సభ సౌమ్యకి ₹38,000 విలువగల చెక్కులను ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిచ రణ్, ఉపసర్పంచ్ గ్యామా శోభన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాఖల రమేష్, లింగన్న, చిట్యాల రంజిత్, కొలిపాక సుమన్, కనగందుల మురళి, ఇందూరి అమర్త, బాదావ తిరుపతితో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఆపద సమయంలో ఆర్థిక సాయం అందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, భూపతి రెడ్డి గారికి ఈ సందర్భంగా లబ్ధిదారులు మరియు గ్రామ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




# రుద్రారంలో గణేష్ లడ్డూకు భారీ ధర

- రూ.2.10 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్నగుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి

**షాబాద, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** రుద్రారం గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూ వేలం పాట ఉత్సాహంగా జరిగింది. ఈ వేలంలో కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రాల విష్ణువర్దన్ రెడ్డి రూ.2.10 లక్షలకు మొదటి లడ్డూను కైవసం చేసు కున్నారు. రెండవ లడ్డూను చిన్నోళ్ల శ్రీనివాస్ రెడ్డి రూ.85 వేల కి కైవసం చేసు కున్నారుఈ సందర్భంగా గుర్రాల విష్ణువ ర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయకుడి ప్రసాదమైన లడ్డూను దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, భక్తి విశ్వా సాలతో నిర్వహించే ఇలాంటి కార్యక్ర మాలు గ్రామంలో ఐక్యతను పెంపొంది స్తాయని అన్నారు. గణపయ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో ప్రతి ఒక్కరి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, రుద్రారం గ్రామం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం భక్తిశ్రద్ధలతో నిర్వ హించిన శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, నృత్యాలు, భజన లతో సందడి నెలకొంది. శోభాయాత్ర అనంతరం వినాయకుడి నిమజ్జన కార్య క్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు





# గణనాథుడి లడ్డూకు భారీ ధర.. హోరాహోరీగా వేలం

- రూ.1.52 లక్షలకు పెద్ద లడ్డూ దన్నె ఐల్లయ్య.. రూ.61 వేలకు చిన్న లడ్డూ ఏదిరె భీరప్ప

**కేశంపేట, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో శ్రీ మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం పాటను గురువారం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. గణనాథుడి ప్రసాదంగా భావించే లడ్డూలను దక్కించుకునేందుకు భక్తులు ఉత్సాహంగా వేలంలో పాల్గొన్నారు. పెద్ద లడ్డూ కోసం పోటీగా వేలం కొనసా గగా, చివరకు దన్నె ఐల్లయ్య రూ.1,52,000లకు లడ్డూను దక్కించుకున్నారు. అలాగే చిన్న లడ్డూను ఎదిరె భీరప్ప రూ.61,000లకు సొంతం చేసుకున్నారు.లడ్డూలు భారీ ధరలకు వేలం కావడంతో శ్రీ మల్లికార్జున యూత్ సభ్యులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో కాకునూరు గ్రామంలో ఆధ్యాత్మిక వాతా వరణం నెలకొంది.అనంతరం దన్నె శంకరయ్య చిన్న కుమారుడు దన్నె మల్లేష్, దన్నె లావణ్య దంపతుల ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జట్టూరి జయమ్మ



నాగిరెడ్డి,శ్రీ మల్లికార్జున యూత్ అధ్యక్షులు ఎదిరె మల్లేష్,కమిటీ సభ్యులు మాజీ ఉప సర్పంచ్ తైద పర్వతాలు, కోడూరు శ్రీశైలం, విగ్రహదాత జట్టూరి శ్రీనివాసరెడ్డి, మోటే శ్రీను, కోడూరు నర సింహులు, కోరే సత్యనారాయణ, కోడూరు రాములు, ఎదిరే శ్రీశైలం,జట్టూరి సత్యనారాయణ రెడ్డి,తాళ్ళ నరసింహులు గౌడ్,చెట్టేమోని బాల్రాజు, చెట్టుమోని నరసింహులు, చాకలి నర సింహులు, దన్నె వెంకటేష్ ,మోటే శివకుమార్,కొడూరు వెంకటయ్య,మోటే వెంకటయ్య,చాకలి వెంకటేష్,కరికె శ్రీను,తు లసి రాములు, దన్నె శంకర్,తైద శ్రీను,తైద అజయ్,ఎదిరె మహేష్,దన్నె మహేష్,జట్టూరి వీరేందర్ రెడ్డి,మోటె రమేష్,దన్నె కుమార్,భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎల్కంటి గ్రామంలో అనంత చతుర్దశి మహోత్సవం.

**రాయపోల్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం ఎల్కంటి గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత అనంత పద్మనాభ స్వామి ఆలయంలో అనంత చతుర్దశి మహోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ పంతులు, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అట్ల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామికి అనంత పద్మనాభ స్వామి వ్రతం, వత్తులు కాల్చడం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఎల్కంటి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శిం చుకున్నారని పేర్కొన్నారు. అనంత పద్మనాభ స్వామి ఎంతో మహిమాన్వితమైన స్వామివారని, స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వా సమని తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా గందే యాదగిరి స్వామివారికి వెండి శఠ గోపం సమర్పించినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు



అందజేసి, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అట్ల రామకృష్ణ రెడ్డి, మంజూష, జహంగీర్, లావణ్య, గ్రామ సర్పంచ్ పిట్ల వెంకటయ్య, వెంకటేష్ , శ్రీనివాస్, వీరేశం, మల్లేశం, గంగ రమేష్, రాజయ్య ఆలయ నిర్వాహకులు, అర్చకులు, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి వరద పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలి

- క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి: కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** జిల్లాలో వర్షాలు, గోదావరి వరద పరిసితులపై జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా వర్షపాతం, గోదావరి నీటిమట్టం, రహదారులు, వంతెనలు, పాఠశాలలు, పంటలు, ఇళ్ల నష్టానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రాణహిత నుంచి సుమారు లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా గోదావరి నీటిమట్టం 25 నుంచి 30 అడుగుల వరకు పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, సిబ్బంది విధుల నిర్వహణను పర్యవేక్షించాలని ఆదేశించారు.జిల్లాలోని పాత వంతెనలు, కల్వర్టులు, రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రమాదకర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ములకలపల్లి వద్ద దెబ్బతిన్న వంతెనపై రాకపోకలను నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వంతెన మరమ్మతు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పాఠశాలల్లో తాగునీరు, మధ్యాహ్న భోజనం కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పంటలకు ఎలాంటి నష్టం జరగలేదని వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. క్షేత్రస్థాయిలో పంటలు, ఇళ్ల నష్టం తదితర పరిస్థితులను పరిశీలించి, నష్టం సంభవించినట్లయితే వెంటనే నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు.అన్ని శాఖల అధికారులు తమ తమ హెడ్‌క్వార్టర్లలో అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

# ప్రజల మనిషి నాలుక యాదగిరి.. ఇక జ్ఞాపకమే

- మాజీ సర్పంచ్ నుంచి ఉమ్మడి శామీర్‌పేట్ మండల ఎంపీపీ వరకు ప్రస్థానం....
- ప్రజాసేవలో చెరగని ముద్ర.. పలువురు ప్రముఖుల ఘన నివాళి.....



**శామీర్‌పేట్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** దేవరయాంజాల్ మాజీ సర్పంచ్, ఉమ్మడి శామీర్‌పేట్ మండల మాజీ ఎంపీపీ నాలుక యాదగిరి మృతి పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఉమ్మడి శామీర్‌పేట్ మండల పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేసిన నాలుక యాదగిరి ఇక లేరన్న వార్తతో దేవరయాంజాల్‌తో పాటు ఉమ్మడి మండల ప్రజలు విషాదంలో మునిగిపోయారు.

**నాలుక యాదగిరి రాజకీయ ప్రస్థానం......**
దేవరయాంజాల్ గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు చేరువ కావడంతో ప్రారంభమైంది. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా ఆయన గుర్తింపు పొందారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ స్థానికంగా తనదైన ముద్ర వేశారు. అనంతరం ఉమ్మడి శామీర్‌పేట్ మండల ఎంపీపీగా బాధ్యతలు చేపట్టి మండల పరిధిలోని వివిధ గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశారు.

**అందరినీ కలుపుకుపోయే స్వభావం......**
రాజకీయాల్లో ఉన్నప్పటికీ వ్యక్తిగత సంబంధాలకు, మానవీయ విలువలకు ఆయన ప్రాధాన్యం ఇచ్చేవారని పలువురు గుర్తుచేశారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా పరిచయమైన ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మెలిగే స్వభావం ఆయన సొంతమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, తనను ఆశ్రయించిన వారికి తనకు సాధ్యమైనంత మేర సహకారం అందించేవారని అన్నారు.ప్రజాప్రతినిధిగా పదవిలో ఉన్న సమయంలోనే కాకుండా, పదవీ విరమణ అనంతరం కూడా స్థానిక ప్రజలతో ఆయనకు అనుబంధం కొనసాగిందని గ్రామస్థులు తెలిపారు. దేవరయాంజాల్ అభివృద్ధి, ఉమ్మడి శామీర్‌పేట్ మండల ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు.

**నివాళులర్పించిన ప్రముఖులు......**
నాలుక యాదగిరి మృతదేహాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డి తదితరులు సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుక యాదగిరి మృతి దేవరయాంజాల్, ఉమ్మడి శామీర్‌పేట్ మండల ప్రజలకు తీరని లోటని అన్నారు. ప్రజలతో మమేకమై పనిచేసిన ఆయన సేవలను ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌గా, మండల పరిషత్ అధ్యక్షుడిగా ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలు అభినందనీయమన్నారు.

**ఈటల రాజేందర్ మాట్లాడుతూ....,**
ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న నాలుక యాదగిరి వంటి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ....**
నాలుక యాదగిరితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. ప్రజల మధ్య ఉంటూ అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉందన్నారు.

**నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ....,**
దేవరయాంజాల్, ఉమ్మడి శామీర్‌పేట్ ప్రాంత అభివృద్ధిలో నాలుక యాదగిరి పాత్రను గుర్తుచేశారు. ఆయన మృతి ప్రజాజీవితానికి తీరని లోటని అన్నారు.

**భీమిడి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.....**
నాలుక యాదగిరితో తనకున్న పరిచయాన్ని, ఆయనతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఆప్యాయంగా పలకరించే వ్యక్తిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

**అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు.....**
అనంతరం నాలుక యాదగిరి అంతిమయాత్రను నిర్వహించారు. దేవరయాంజాల్ గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తరలి వచ్చి ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. అంతిమయాత్రలో పలువురు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ప్రజల మధ్య జీవించి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసిన నాయకుడిగా నాలుక యాదగిరి జ్ఞాపకాలు మిగిలిపోతాయని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సేవా సంకల్పంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం




**నేరేడ్ మెట్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా యాప్రాల్‌లోని లక్ష్మీనారాయణ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 200 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రక్తపోటు, రక్త పరీక్షలు, ఈసీజీ, కంటి, దంత పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను తీసుకెళ్లడంతోపాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలపై సూచనలు అందించారు.మేడ్చల్–మల్కాజిగిరి అర్బన్ జిల్లా భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎస్. ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్‌రెడ్డి, జాతీయ మండలి సభ్యురాలు గీతా మూర్తి, డాక్టర్ మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్లు శ్రవణ్, రాజలక్ష్మి , డాక్టర్ సత్యనారాయణబాబు, విఘ్నేశ్వర్, మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, భాజపా నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులే లక్ష్యంగా సొసైటీ సేవలు

- రూ.55.18 లక్షల లాభాలు.. సాగు రుణాలతో రైతులకు అండ: సొసైటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి



**శామీర్‌పేట్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా శామీర్‌పేట్ వ్యవసాయదారుల సేవా సహకార సంఘాన్ని లాభాల బాటలో నడిపిస్తూ, రైతులకు అవసరమైన రుణాలు, ఇతర సేవలను అందిస్తున్నామని సొసైటీ అధ్యక్షుడు రామిడి మధుకర్‌రెడ్డి తెలిపారు. శామీర్‌పేట్ సొసైటీ 47వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఆర్థిక పరిస్థితి, రైతులకు అందిస్తున్న సేవలు, భవిష్యత్ కార్యాచరణపై సభ్యులతో చర్చించారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో సొసైటీ రూ.55.18 లక్షల లాభాలను ఆర్జించిందని మధుకర్‌రెడ్డి తెలిపారు. రైతులకు సాగు పెట్టుబడుల కోసం అవసరమైన రుణాలతోపాటు భూములపై స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను అందిస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని చెప్పారు. రైతుల అవసరాలకు అనుగుణంగా [illegible]

లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మధుకర్‌రెడ్డి తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు ధాన్యం ఆరబెట్టేందుకు అనువైన స్థలం కల్పించే దిశగా పాలకవర్గం చర్యలు చేపడుతోందన్నారు. సొసైటీ సభ్యుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని, సభ్యుడు మృతి చెందిన సందర్భంలో వారి కుటుంబ సభ్యులకు రూ.6 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. సొసైటీని మరింత బలోపేతం చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమన్నారు. సమావేశంలో వ్యవసాయ అధికారి సీహెచ్. రమేశ్, రైతు ఉత్పత్తిదారుల సంఘం సమన్వయకర్త పవన్‌కల్యాణ్, ఉపాధ్యక్షుడు మ్యాకల ఐలయ్యయాదవ్, డైరెక్టర్లు, రైతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి.



**ఏన్కూర్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఏన్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ బాబు శుక్రవారం సందర్శించారు. పీహెచ్‌సీలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని ఆయన పరిశీలించారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను తనిఖీ చేశారు. ప్రస్తుతం ప్రబలుతున్న సీజనల్ వ్యాధులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన వైద్య పరీక్షలు,చికిత్సలు, ఇతర వైద్య సదుపాయాలను సకాలంలో అందించాలని సూచించారు. ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైలారంలో పర్యావరణహిత మట్టి వినాయకుడు



**వర్గల్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మైలారం గ్రామంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలో సిద్ది వినాయక గ్రూప్ ఆధ్వర్యంలో పర్యావరణహితంగా మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించారు. గత పది సంవత్సరాలుగా మట్టి వినాయకుడిని ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. శబ్ద కాలుష్యానికి దూరంగా డోలు, సప్పుల వాయిద్యాలతో పాటు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అరటాకుల్లో భోజనం, స్టీల్ గ్లాసులను ఉపయోగించి భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 21 మంది కుటుంబ సభ్యులతో మహాగణపతి హోమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి బిందెలతో నీటిని తీసుకువచ్చి మండపం వద్దనే వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జనం అనంతరం ఆలయ ఆవరణలోని ఖాళీ స్థలంలో కుటుంబ సభ్యులతో కలిసి కొబ్బరి మొక్కలను నాటారు. ప్రజలు భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణలోనూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్.



**ఏన్కూర్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** మండల ప్రత్యేక అధికారి ఎం.డి. ముజాహిద్దీన్ శుక్రవారం ఎంపీపీఎస్, శ్రీరాంపురం తండా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులను పరిశీలించి ఉపాధ్యాయులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

- **పౌష్టికాహారంతో ఆరోగ్యకరమైన జీవనానికి బాటలు వేయాలి-ICDS సూపర్వైజర్ రేణుక**



**దిండి (గుండ్లపల్లి), సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది సూచించారు. 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా శుక్రవారం డిండి మండలంలోని గుండ్లపల్లి, పాత గోనకల్ గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిరుధాన్యాల ప్రాధాన్యత, పౌష్టికాహారం అవసరం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, కూరగాయలు వంటి పోషక విలువలు కలిగిన పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహార సేవలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం పోషకాహారంపై అవగాహన పెంచుకుని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని కోరారు.

# ఘనంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**మంథని, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతి వేడుకలను మంథని పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ మాట్లాడుతూ.. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీవితాన్ని, ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాలను ప్రస్తావించారు. ఆయన సేవా స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బోగోజు శ్రీనివాస్, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జి వొజ్జల మురళీకృష్ణ, సీనియర్ నాయకుడు నారమల్ల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, నాయకులు చంద్రయ్య, కోరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

- **బీజేపీ మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు**
- **బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు**



**తలకొండపల్లి, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** తలకొండపల్లి భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీనదయాళ్ చిత్రపటాము దగ్గర నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాండ్ మాట్లాడుతూ..పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన 'అంత్యోదయ' మరియు 'ఏకాత్మ మానవతావాద' సిద్ధాంతాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శవంతమని కొనియాడారు. సమాజంలో అట్టడుగున ఉన్న చివరి వ్యక్తి అభివృద్ధి చెందే వరకు కృషి చేయడమే నిజమైన ప్రజాసేవ అని, ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని ఆశయ సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెరుమాళ్ళ రాజు,మాజీ ఉప సర్పంచ్ బీజేవైఎం నాయకులు పద్మ అనిల్ ముదిరాజ్, బండి యాదయ్య,బొల్లా శ్రీను, సిధాయ్య, ప్రసాద్,తిరుమని గణేష్ గౌడ్, ఈసరి బాలకృష్ణ, కటుమల విజయ్ కుమార్, ఇస్లావత్ వెంకటేష్ నాయక్, కృష్ణ, మహేందర్, సురేష్, పరమేష్, రాము, కుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ





**నాగోల్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** నాగోల్ డివిజన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, జీఎస్ఐ డివిజన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షులు పంగ శ్రీకాంత్ పాల్గొని పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి సేవలను, సిద్ధాంతాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశ సమగ్ర అభివృద్ధి, పేదలు మరియు అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంత్యోదయ భావనను ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే ఆయన ఆలోచనలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దేశం, సమాజం మరియు ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని ఆయన చూపిన మార్గంలో ప్రతి కార్యకర్త సేవాభావంతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు సిద్దాల ఐలయ్య, బద్దం బాలకృష్ణ గౌడ్, వాస్పరి మల్లేష్, సంజీవరెడ్డి, కాలం శెట్టి లయ, నరేందర్ రెడ్డి, గజ్జల శేఖర్, నల్ల మునేందర్, రాఘవ చారి శ్రీనివాస్, బీజేవైఎం నాగోల్ డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్పల్లిలో ఘనంగా గణపతి నిమజ్జనోత్సవం.. వైభవంగా శోభాయాత్ర!





**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకోవడంతో గణపతి నిమజ్జనోత్సవాన్ని ప్రజలు, భక్తులు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ మండపాల్లో కొలువుదీరిన భారీ వినాయక విగ్రహాలను ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ శోభాయాత్రను వైభవంగా కొనసాగించారు. ఈ శోభాయాత్రలో భారీ వినాయక విగ్రహాలు, రంగురంగుల అలంకరణలు, డప్పు వాయిద్యాలు, భక్తుల జయజయధ్వనుల నడుమ కోలాహలంగా సాగింది. విగ్రహాల ఊరేగింపు వాహనాల వెనుక పెద్ద సంఖ్యలో భక్తులు, యువకులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. యువకులు డి జె పాటలకు డాన్సులతో ఉత్సాహంగ పాల్గొన్నారు నిమర్జన శోభాయాత్ర ప్రశాంతంగా, సురక్షితంగా సాగేందుకు పోలీసులు తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా, భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రజలందరూ సమన్వయంతో, ఆధ్యాత్మిక వాతావరణంలో శోభాయాత్రను విజయవంతం చేసినందుకు ఉత్సవ నిర్వాహకులు మరియు అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# సహకార సంఘ సభ్యుల ప్రయోజనాలకే ప్రాధాన్యత

- **సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** సహకార సంఘ సభ్యులు, రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ సింగిల్ విండోను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 89వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, ఎరువులు, ధాన్యం కొనుగోలు వంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు.గత రబీ సీజన్‌లో 36 కేంద్రాల ద్వారా 5,05,585 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి జిల్లాలో, రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచామని పేర్కొన్నారు. గుంజపడుగు శివారులో రూ.3.40 కోట్లతో పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్రాజెక్టు పూర్తి చేశామని, దీనివల్ల సంఘానికి సుమారు రూ.51 లక్షల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ప్రస్తుత ధాన్యం కొనుగోలు సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య జమ, ఖర్చుల వివరాలను సభకు వివరించారు. సభ్యులు లేవనెత్తిన అంశాలకు చైర్మన్ సమాధానమిచ్చారు. సంఘ మాజీ కార్యదర్శి మామిడాల అశోక్‌కుమార్ అకాల మృతికి సమావేశం సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి –మొండయ్య, ఉడుత మాధవి – పర్వతాల్ యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, సర్పంచులు తోటపల్లి పోచయ్య, సంగెం సరోజన– గట్టయ్య, న్యాతరి లతా–శ్రీనివాస్, గుమ్మడి సమ్మయ్య, సంధ్య–భానేష్, జాడి రామస్వామి, మాజీ ఎంపిపి కొండ శంకర్, సంఘ మాజీ డైరెక్టర్ ఇనుముల సతీష్, నాయకులు బెజ్జంకి డిగంబర్, వేల్పుల గట్టయ్య, తిరుపతి, సబ్బని సంతోష్, పెద్ద సంఖ్యలో సభ్యులు, రైతులు,సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తరలిస్తే.. ఉద్యమమే!

- డిగ్రీ కళాశాల తరలింపు చారిత్రక తప్పిదం...కొండేల మారుతి




**మంథని, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఎన్నో పోరాటాలు, ఆందోళనల ఫలితంగా సాధించుకున్న మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తరలించడం చారిత్రక తప్పిదమని, ఇది విద్యాభివృద్ధిలో తిరోగమన చర్య అని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండేల మారుతి అన్నారు. శుక్రవారం మంథని డివిజన్ డబ్ల్యుజే ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కళాశాల ఆవిర్భావం, అభివృద్ధి ప్రస్థానం, తరలింపు వల్ల కలిగే నష్టాలను వివరించారు.పోరాటాల ఫలితంగా కళాశాల ఆవిర్భావం1979లో అప్పటి విద్యార్థులు, యువత రెండేళ్లపాటు చేసిన పోరాటాల ఫలితంగా మంథనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటైందని మారుతి గుర్తుచేశారు. వంద రోజుల నిరాహార దీక్షలు, నిరసన ప్రదర్శనలు, విద్యా తరగతుల బహిష్కరణ వంటి ఉద్యమాల ద్వారా కళాశాల సాధించుకున్నారని తెలిపారు. ప్రజల చిరకాల వాంఛగా ఏర్పాటైన ఈ కళాశాల 1981 నవంబర్ 16న ప్రారంభమైందన్నారు.వసతుల కోసం ఎన్నో అవస్థలుకళాశాల తొలినాళ్లలో జూనియర్ కళాశాలలో తరగతులు నిర్వహించడంతో గదుల కొరత, ఇతర సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలోనూ ఇబ్బందులు తలెత్తి వివాదాలకు దారితీశాయని పేర్కొన్నారు. 1983లో వచ్చిన భారీ వరదల నేపథ్యంలో కళాశాల వసతుల దుస్థితిని అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వరద బాధితుల పునరావాస కేంద్రం కోసం నిర్మించిన గదులను కళాశాల వినియోగించుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆ భవనాల్లో సుమారు 33 ఏళ్లపాటు కళాశాల కొనసాగిందన్నారు.సొంత భవనంలో కొనసాగుతున్న కళాశాల2012లో మంథని నుంచి మల్లెపల్లి శివారులోని సొంత భూమిలో నిర్మించిన భవనాల్లో కళాశాల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని మారుతి తెలిపారు. నాక్ బృందం కళాశాలకు బి గ్రేడ్ గుర్తింపు ఇచ్చిందని, అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని సిఫార్సు చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. రెండు విడతలుగా గ్రీన్ క్లియరెన్స్‌కు సంబంధించిన అంశాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.పీజీ కళాశాల ఏర్పాటు హామీ ఏమైంది?మంథని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కళాశాలను సందర్శించిన సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే డిగ్రీ కళాశాలతోపాటు పీజీ కళాశాలను కూడా ఏర్పాటు చేస్తామని బహిరంగంగా హామీ ఇచ్చిన విషయాన్ని మారుతి గుర్తుచేశారు. కళాశాలను మరింత అభివృద్ధి చేయాల్సిన సమయంలో తరలింపు నిర్ణయం తీసుకోవడం విద్యాభిమానులను కలవరపెడుతోందన్నారు.కళాశాల జల్సా రాయుళ్లకు అడ్డాగా మారే ప్రమాదండిగ్రీ కళాశాలను తరలిస్తే ప్రస్తుతం ఉన్న క్యాంపస్‌లో అసాంఘిక కార్యకలాపాలు పెరిగి, జల్సారాయుళ్లకు అడ్డాగా మారే ప్రమాదం ఉందని మారుతి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా ఏర్పడిన విద్యాసంస్థను తరలించడం సమంజసం కాదని పేర్కొన్నారు.సంరక్షణ మండలి ఏర్పాటుకళాశాల తరలింపును అడ్డుకునేందుకు గతంలో చేసిన పోరాటాలకంటే పదింతల తీవ్రతతో ఉద్యమిస్తామని మారుతి హెచ్చరించారు. అవసరమైతే ప్రాణత్యాగానికైనా వెనుకాడకుండా అవిశ్రాంతంగా పోరాడతామని ప్రకటించారు. కళాశాల పరిరక్షణ కోసం విద్యాభిమానులతో కలిసి సత్వరమే డిగ్రీ కళాశాల సంరక్షణ మండలిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాజకీయాలకు తావులేని విధివిధానాలతో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కళాశాల పరిరక్షణకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## యువతీ అదృశ్యం......



**శామీర్ పెట్టి, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** పనికి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మజీద్‌పూర్ గ్రామానికి చెందిన కీర్తన (19) ఈ నెల 23న ఉదయం 8.30 గంటలకు ఇంటి నుంచి పనికి వెళ్లింది. అయితే తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీశారు. ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.కీర్తన రావల్‌కోల్ గ్రామంలోని ఓ నర్సరీలో గత నాలుగు నెలలుగా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు జీనోమ్ వ్యాలీ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతి ఆచూకీ కోసం వివిధ కోణాల్లో విచారణ జరుపుతూ గాలింపు చర్యలు చేపట్టారు.కీర్తన ఎత్తు సుమారు 4.8 అడుగులు, గోధుమ వర్ణంతో ఉంటుందని పోలీసులు తెలిపారు. అదృశ్యమైన సమయంలో లైట్ బ్లూ టాప్, బ్లాక్ లెగ్గిన్, బ్లాక్ చున్నీ ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా కనిపించిన వారు వెంటనే జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్‌కు 8712663689 నంబర్‌కు సమాచారం అందించాలని సీఐ గురువయ్య గౌడ్ కోరారు.

## మీరు ఇచ్చిన ప్రకటనలోని ప్రధాన అంశాలను మాత్రమే తీసుకుని, ఆరోపణలను రవి ప్రకాష్ వ్యాఖ్యలుగా స్పష్టంగా పేర్కొంటూ, జిల్లా విలేకరి శైలిలో సంక్షిప్తంగా రూపొందించాను.

- అసత్య కథనాన్ని ఖండించిన టీఎన్‌జీవో సంఘం
- వాస్తవాలు తెలుసుకోకుండా ఉద్యోగుల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసేలా వార్తలు రాయడం సరికాదు: బి. రవి ప్రకాష్

**మంథని, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** సహకార సంఘ సభ్యులు, రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ సింగిల్ విండోను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 89వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, ఎరువులు, ధాన్యం కొనుగోలు వంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు.గత రబీ సీజన్‌లో 36 కేంద్రాల ద్వారా 5,05,585 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి జిల్లాలో, రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచామని పేర్కొన్నారు. గుంజపడుగు శివారులో రూ.3.40 కోట్లతో పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్రాజెక్టు పూర్తి చేశామని, దీనివల్ల సంఘానికి సుమారు రూ.51 లక్షల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ప్రస్తుత ధాన్యం కొనుగోలు సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య జమ, ఖర్చుల వివరాలను సభకు వివరించారు. సభ్యులు లేవనెత్తిన అంశాలకు చైర్మన్ సమాధానమిచ్చారు. సంఘ మాజీ కార్యదర్శి మామిడాల అశోక్‌కుమార్ అకాల మృతికి సమావేశం సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి –మొండయ్య, ఉడుత మాధవి – పర్వతాల్ యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, సర్పంచులు తోటపల్లి పోచయ్య,



సంగెం సరోజన– గట్టయ్య, న్యాతరి లతా–శ్రీనివాస్, గుమ్మడి సమ్మయ్య, సంధ్య–భానేష్, జాడి రామస్వామి, మాజీ ఎంపిపి కొండ శంకర్, సంఘ మాజీ డైరెక్టర్ ఇనుముల సతీష్, నాయకులు బెజ్జంకి డిగంబర్, వేల్పుల గట్టయ్య, తిరుపతి, సబ్బని సంతోష్, పెద్ద సంఖ్యలో సభ్యులు, రైతులు,సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



**ఏన్కూర్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు బోల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నరుకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఏకాత్మక తా మానవతా వాదాన్ని ప్రబోధించిన మహర్షి అని, అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొవ్వూరు నాగేశ్వరరావు ,దర్శయ్య, ప్రవీణ్ ,మోరబోయిన కృష్ణ, రాజేందర్, జగసాని శ్రీనివాసరావు, దేవి శెట్టి వెంకట కృష్ణారావు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్



**కొత్తపేట, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పలు గణేష్ మండపాలను సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్న కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నాయకోటి పవన్ కుమార్,అనంతరం గణేష్ శోభాయాత్ర, నిమజ్జనోత్సవ కార్యక్రమంలో భాగంగా గణేష్ ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు హాజరై, శోభాయాత్రకు తరలివెళ్తున్న గణనాథులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు మరియు ప్రజలకు గణేష్ నిమజ్జనోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విఘ్నాధిపతి శ్రీ గణేశుని ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## నిమజ్జన భక్తులకు ప్రసాద వితరణ .. మానవసేవే మాధవసేవ టీం సేవాభావం

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** వినాయక నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులకు మల్కాజిగిరిలోని "మానవసేవే మాధవసేవ" టీం సేవా కార్యక్రమం చేపట్టింది. సఫిల్‌గూడ మినీ ట్యాంక్ వద్ద భక్తుల కోసం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా గణనాథుడు, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు పులిహోర, దద్దోజనం, తాగునీరు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టీం గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఆహారం, నీరు అందించాలనే సంకల్పంతో గత ఐదేళ్లుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమానికి సహకరించిన గ్రూప్ సభ్యులు, దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస క్యాటరర్స్ శ్రీనివాసరావు, లక్ష్మణ్ యాదవ్, ఎక్సైడ్ బ్యాటరీస్ వెంకటేష్, మోహన్ రాజు, డాక్టర్ సుధాకర్, జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీనివాస్ చారి, మహమ్మద్ రషీద్ తదితరుల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో



కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, వెంకటేష్, రాహుల్ తదితరులు పాల్గొని భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

# బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడో..?




**ఏన్కూర్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండల పరిధిలోని ఆరికాయలపాడు- జన్నారం గ్రామాల మధ్య వాగు పొంగిపొర్లడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాలు కురిసిన ప్రతిసారీ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు కూడా అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి గతంలోనే అనుమతి లభించిందని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నప్పటి కీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం పై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు సౌరశక్తి భరోసా..
# డీఈ రమేష్ క్షేత్రస్థాయి పరిశీలన



**ఏన్కూరు, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల పరిధిలోని శ్రీరామగిరి ,లచ్చగూడెం గ్రామంలో వ్యవసాయ అవసరాలకు సౌర విద్యుత్ వ్యవస్థను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసే అంశంపై విద్యుత్ శాఖ డీఈ రమేష్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ మోటార్ల వద్దకు వెళ్లి ప్రస్తుత విద్యుత్ సరఫరా పరిస్థితిని పరిశీలించడంతో పాటు, సౌర విద్యుత్ ద్వారా మోటార్లను నిర్వహించే అవకాశాలను పరిశీలించారు.రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తగ్గించే దిశగా సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులు చర్చించారు. ప్రయోగాత్మకంగా సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలు, మోటార్ల వద్ద ఉన్న పరిస్థితులు, అవసరమైన సాంకేతిక ఏర్పాట్లను డీ.ఈ రమేష్ పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి యాసిన్, ఏఈ ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాగు వరద పరిస్థితిని పరిశీలించిన
## పినపాక తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి



**పినపాక, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని ఈ బయ్యారం సమీపంలో ఉన్న పెద్దవాగు వరద ఉధృతిని పినపాక తహసీలార్ శ్రీనివాస రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్ తో కలిసి ఆయన వాగులోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని, ముంపు ముప్పు ఉన్న ప్రాంతాలను పరిశీలించి, అధికారుల నుంచి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... వర్షాల కారణంగా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, అత్యవసర సమయాల్లో సహాయం అందించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. వర్షాలు, వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు వాగు పరివాహక ప్రాంతాల నివాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి.వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న సమయంలో వాటిని దాటేందుకు సాహసించకూడదు.పిల్లలు, పశువుల కాపరులు వాగుల వైపు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్థానిక రెవెన్యూ అధికారులకు లేదా మండల పరిషత్ కార్యాలయానికి సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లిలో భక్తిశ్రద్ధలతో గణపతి నిమజ్జనం




**కేశంపేట, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణనాథుడిని భక్తులు, యువత ఉత్సాహంగా ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు గణపతి నామస్మరణలు, జైజైకారాలతో సందడి చేశారు. కార్యక్రమంలో కంటెస్టెడ్ సర్పంచ్ ప్రేమ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యుడు మాధవ్, నాయకులు ఉదయ్ గౌడ్, సత్యం గౌడ్, శివ గౌడ్, సాయి గౌడ్, అరవింద్ గౌడ్, రితీష్, తక్రుబ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**రూ.52 వేలతో మహాగణపతి లడ్డూ సొంతం**

కొండారెడ్డిపల్లి గ్రామంలోని గౌడ్స్ కాలనీలో ఏర్పాటు చేసిన మహాగణపతి లడ్డూ వేలంపాటలో ఎస్ఎస్ డైరీ ఫార్మ్స్ అధినేతలు కానం శివగౌడ్, బుర్రి సాయిగౌడ్ రూ.52 వేలతో లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వినాయక సేవా సమితి సభ్యులు వారికి అభినందనలు తెలిపారు. మహాగణపతి ఆశీస్సులు శివగౌడ్, సాయిగౌడ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**కాకునూరులో ఘనంగా అన్నదానం.. విఘ్నేశ్వరుడి సన్నిధిలో సేవా స్ఫూర్తి**

కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కీర్తిశేషులు అల్లం రామకోటి రెడ్డి, అల్లం వెంగల్ రెడ్డి జ్ఞాపకార్థంగా సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని చాటినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వర యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కీర్తిశేషుల జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. భక్తి, సేవ, ఐక్యతతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో విఘ్నేశ్వర యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**వినాయకుడి లడ్డూకు భారీ ధర.. రూ.2.30 లక్షలకు సొంతం**

కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలంపాట శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేలంపాటను ఆసక్తిగా తిలకించారు. పెద్ద లడ్డూకు పోటీగా వేలం కొనసాగగా, చివరకు గంగపురం మహాలింగం రూ.2,30,000లకు దక్కించుకున్నారు. చిన్న లడ్డూను పోరండ్ల శ్రీనివాసులు రూ.5,500లకు సొంతం చేసుకున్నారు. లడ్డూలను దక్కించుకున్న భక్తులు వినాయకుడి ఆశీస్సులతో కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,, ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో లడ్డూ వేలంపాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. వేలంపాట ద్వారా వచ్చిన మొత్తాన్ని ఉత్సవాల నిర్వహణతో పాటు సామాజిక కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. లడ్డూ వేలంపాట విజయవంతం కావడంతో నిర్వాహకులు, కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. లడ్డూలను దక్కించుకున్న గంగపురం మహాలింగం, పోరండ్ల శ్రీనివాసులను నిర్వాహకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# షామీర్‌పేట పెద్ద చెరువుకు సీట్‌బెల్ట్‌తో వినాయకుడు

- అంగరంగ వైభవంగా గణేశ్ నిమజ్జనోత్సవాలు






**శామీర్ పేట, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** గణేశ్ నిమజ్జనోత్సవాలు శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద శుక్రవారం అంగరంగ వైభవంగా కొనసాగాయి. షామీర్‌పేట పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో గణనాథులను భక్తులు నిమజ్జనానికి తరలించారు. భక్తుల నినాదాలతో చెరువు పరిసర ప్రాంతాలు మార్మోగాయి.ప్రత్యేకంగా ఓ వినాయక విగ్రహాన్ని వాహనంలో సీట్‌బెల్ట్ కట్టి తరలించడం అందరినీ ఆకట్టుకుంది. వినాయకుడికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా భక్తులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.నిమజ్జనోత్సవాల సందర్భంగా షామీర్‌పేట పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కీసర సర్కిల్ పోలీసు అధికారులు సిబ్బందిని పెద్ద సంఖ్యలో మోహరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడంతోపాటు రాత్రివేళల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.భక్తుల సౌకర్యార్థం 24 గంటలూ తాగునీటి సరఫరా, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచారు. వాలంటీర్లను ఏర్పాటు చేసి చెరువు పరిసరాల్లో భక్తులకు అవసరమైన సహాయాన్ని అందించారు. నిమజ్జనోత్సవాలను తిలకించేందుకు చిన్నారులు, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అధికారులు, పోలీసులు సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్లతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది.

# భూపాలపట్నం రహదారిపై వర్షపు నీరు..
# తక్షణ చర్యలు చేపట్టిన ఎంపీడీవో, సర్పంచ్




**పినపాక, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** పినపాక మండలం భూపాలపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో భారీ వర్షాల కారణంగా రహదారిపై వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్న విషయం గుర్తించిన సర్పంచ్ స్వప్న వెంటనే స్పందించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి నీరు నిలిచిన ప్రాంతంలో అవసరమైన చర్యలు చేపట్టారు. చేపట్టిన పనులను ఎంపీడీవో సంకీర్త్, ఎంపీవో వెంకటేశ్వరరావు పరిశీలించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. దీంతో స్థానికులు సర్పంచ్, అధికారుల స్పందనపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ శ్రీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ఆరెంద విద్యార్థులకు క్రీడా దుస్తులు

- **క్రీడలతో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందుతుంది... మాజీ సర్పంచ్ లింగారెడ్డి**




**మంథని, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ :** విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు మంథని మండలం ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ లింగారెడ్డి శుక్రవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు చేసిన విజ్ఞప్తికి స్పందించి ఆయన ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలు, వ్యాయామంతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకుని నిరంతరం సాధన చేస్తే ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని లింగారెడ్డి తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయ బృందం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జె. రామస్వామి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ టి. స్రవంతి, సీఆర్పీ మల్లయ్య, ఉపాధ్యాయులు గియాజుద్దీన్, సువార్త, మమత, పద్మజ, శ్రీలత, శ్రీవాణి, సహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడా దుస్తులు అందించిన లింగారెడ్డికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# పినపాకలో ప్రైవేటు ఫైనాన్సర్ల పంజా

- **వడ్డీ వ్యాపారుల వేధింపులతో సామాన్యుల రోదన!**







**పినపాక, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** పినపాకలో ప్రవేట్ ఫైనాన్సర్స్, ఆటో ఫైనాన్సర్స్ ఆగడాలు రోజురోజుకిమితిమీరిపోతున్నాయి. ప్రజల అవసరాలను ఇబ్బందులను ఆసరాగా చేసుకుని, నేనున్నానంటూ ముందుకు వచ్చే ఈ ఫైనాన్స్ ముందుగా లోన్లు ఇవ్వటం ఆ తర్వాత ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేయడం నిత్యం పరిపాటిగా మారిపోయింది. రుణం తీసుకునే బాధితులకు ఇచ్చే సమయంలో ఒకలాగా వ్యవహరించడం, ఈఎంఐలు కట్టడంలో ఆలస్యమైతే మరోలాగా వ్యవహరిస్తూ ఫైనాన్స్ వ్యాపారస్తులు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక నెల రెండు నెలలు వాయిదాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న బాధితుడు ఇంటి ముందుకు వచ్చి హడావుడి చేయటం బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. నేరుగా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ వాయిదాలు చెల్లించని వారి ఇంటికి వచ్చి బెదిరించడం, మహిళలకు ఫోన్లు చేసి ఇబ్బందులకు గురి చేయటం రకరకాల ఆకృత్యాలకు మణుగూరు పట్టణం నిలయంగా మారిపోయింది.

**వసూళ్ల పేరుతో వేధింపులు**

రుణం తీసుకున్న వ్యక్తి నుంచి బకాయిలను వసూలు చేసుకునే హక్కు రుణదాతకు ఉన్నప్పటికీ. అందుకు చట్టబద్ధమైన విధానాలను అనుసరించాల్సి ఉంటుంది. ఇది ఆర్.బీ.ఐ పరిధిలో బ్యాంకులు నిబంధనలు పాటించడం లేదు. వసూళ్ల పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరించడం, ఎన్ బి ఎఫ్ సి లు రుణ వసూలులో నియమ నిబంధనలు పాటించకుండా వ్యవహరించడం. ఈఎంఐలు ఆలస్యమైన వారి కుటుంబ సభ్యులను బెదిరించడం లాంటి ఆకృత్య చర్యలు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెల్ ఫోన్లు ద్వారా ఇంట్లో ఉండే మహిళలను బెదిరించడం బహిరంగంగానే అవమానించడం లాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అనుమతినేని ఫైనాన్సర్ చేతిలో నలిగిపోతున్న సామాన్యులు**

పినపాకలో చుట్టుపక్కల ప్రాంతాల్లో అనుమతి లేని ఫైనాన్సర్స్ పుట్టగొడుగుల్లాగా పెరిగిపోయారు. వీరికి ఒక నియమం నిబద్ధత చట్టం పరిధిలో న్యాయ సూత్రాలు అటువంటి ఏమీ పాటించరు. ఈ ప్రతి ఫైనాన్స్ కి ఏదో ఒకటి కుటుంబ సభ్యుల పేరుతో కరపత్రాలు వేసుకుని వీధి వీధి తిరుగుతూ ప్రజలను వేపు కొని తింటున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. వీరికి ఎటువంటి అనుమతులు ఉండవు ఫైనాన్సర్ బిజినెస్ లైసెన్సులు ఉండవు, ఆర్.బి.ఐ బ్యాంకు రూల్స్ ను పాటించరు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారు. రుణ ఇచ్చేముందు వడ్డీ రేటు ఇతర చార్జీలు ఈఎంఐలు ఆలస్యం రుసుములు, రుణ నిబంధనలు వంటివి బాధితులకు ముందే తెలియజేయాలని ఆర్బీఐ స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఆర్బీఐ మార్గదర్శకాలు ప్రకారం నియంత్రత ఎన్బిఎఫ్సీలు రుణ నిబంధనలను రుణ గ్రహీతకు అర్థమయ్యే భాషలో స్పష్టంగా ముందుగానే తెలియజేయాల్సిన అవసరం ఉంది. కానీ ఇటువంటి నిబంధనలు ఏమిపాటించరు వాళ్లకి సొంత చట్టాలు సొంత రూల్స్ ను పాటిస్తూ వడ్డీ, చక్ర వడ్డీలు పేరుతో బాధితులను ముక్కు పిండి వసూలు చేయడం వాళ్ల ప్రధాన కర్తవ్యం.

**ఆటో ఫైనాన్సర్స్ ఆగడాలు**

పినపాకలో నిరుద్యోగ యువతకు ఆటోలు కొనుక్కునే పేరుతో ఆటో ఫైనాన్సర్ ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఏద ఒక సంస్థ పేరుతో వారి రకరకాలుగా పేర్లు సృష్టించుకుని ఎటువంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా వ్యవహరించడం వీరి ప్రధాన ధ్యేయం.రిజిస్ట్రేషన్ లైసెన్సు, రుణ ఒప్పందాలు, వడ్డీ రేట్లు వసూలు విధానం ఈ ఫైనాన్స్ లో నిబంధనలు పాటించరు. వీరు ఆగడాలతో సామాన్యుల జీవితాలు అతలాకుతమైపోతున్నాయి. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో డబ్బు కోసం ఆశ్రయించే అమాయకులను వీళ్లు టార్గెట్ చేస్తూ, ఆన్లైన్ చేస్తున్నామని చెప్పి దారుణమైన మోసాలకు పాల్పడుతున్నారు.

**చక్రవడ్డీలమాయాజాలం మీటర్ వడ్డీల దందా**

ప్రైవేట్ ఫైనాన్సర్స్, ఆటో ఫైనాన్స్ చక్రవడ్డీల మాయాజాలం, మీటర్ వడ్డీల దందాతో సామాన్యుడు గుండెలు గుబేల్ మంటున్నాయి. బ్యాంకు వడ్డీలు కంటే భిన్నంగా నెలకు 10 శాతం నుండి 30% వరకు వడ్డీలు వసూలు చేస్తూ ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తారు. ఇందులో ముఖ్యంగా కటింగ్ పేరుతో భారీ దోపిడీకి పాల్పడుతూ లక్ష రూపాయలు రుణం ఇస్తే, ముందే వడ్డీ పేరిట 20 వేలు కట్ చేసుకుని బాధితుడు చేతిలో 80, వేలు మాత్రమే పెడతారు. కానీ కాగితాలపై మాత్రం పూర్తి మొత్తానికి సంతకాలు తీసుకుంటారు, అవసరం అయితే ఖాళీ చెక్కులు తీసుకోవడం లాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. మరికొందరు దగ్గర రిజిస్ట్రేషన్ ఫీజులని కాగితాల ఖర్చులను మరో ఐదు వేలు ముక్కుపిండి వెంటనే వసూలు చేస్తారు. అప్పిచ్చే ముందే ఫైనాన్సర్స్ బాధితుల నుండి కాళీ ప్రామిసరీ నోట్లు, సంతకం చేసి తెల్లగాయితాలు కాళీ చెక్కులను గ్యారెంటీగా తీసుకుంటారు. సకాలంలో డబ్బు కట్ట లేకపోతే ఈ ఖాళీ పత్రాలను ఉపయోగించి కోట్లు చుట్టూ తిప్పుతామని బెదిరింపులు పాల్పడుతూ ఉంటారు. ఇళ్ల స్థలాలు బంగారం వంటి విలువైన ఆస్తులను తక్కువ ధరలకే తమ పేరు అగ్రిమెంట్ రాయించుకోవడం. ఇటువంటి అనుమతు లేని ఫైనాన్సర్స్ పినపాకలో చాపకింద నీరుల వ్యవహరిస్తూ సామాన్యుడను పీల్చి పిప్పి చేస్తున్నారు. అయినా పట్టించుకునే నాధుడే లేరు ఉన్న తమకేమీ పట్టినట్టు వివరిస్తూ ఉండటంతో ప్రైవేట్‌బు ఫైనాన్స్ ఆగడాలు శ్రుతిమించి పాకాన పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రైవేటు ఫైనాన్స్ పై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# నిమ్మ వాగు లో చేపల వేట సందడి.




**ఏన్కూర్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామాల మధ్య ప్రవహిస్తున్న నిమ్మ వాగులో చేపల వేట సందడి నెలకొంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వాగులో పెరిగిన వరద ఉధృతి క్రమంగా తగ్గడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి జాలర్లు, చేపల వేట పై ఆసక్తి ఉన్న వేటగాళ్లు వాగు వద్దకు చేరుకున్నారు. జాల ర్లు వలలను గాల్లోకి విసిరి నీటిపై పరచి చేపలను పట్టుకుంటుండగా, వలలను నీటిలోకి విసిరి కొంతసేపటి తర్వాత బయటకు లాగుతున్న సమయంలో పెద్ద సంఖ్యలో చేపలు వలలో చిక్కడంతో వేటగాళ్ల ఉత్సాహం నెలకొంది. వాగు పరిసరాల్లో చేపల వేట సందడి వాతావరణం కనిపించింది. వాగులో చేపల వేట దృశ్యాలు కనువిందు చేశాయి.

# జర్మన్ భాష శిక్షణ కోసం పేర్లు నమోదు చేసుకోవాలి : జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** నర్సింగ్, ఫిజియోథెరపిస్ట్ కోర్సులు పూర్తి చేసిన ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా జర్మన్ భాష శిక్షణ జిల్లా ఉపాధి కార్యాలయంలో టామ్ కామ్ ఆధ్వర్యంలో అందించనున్నామని, ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్మన్ భాషా శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు జర్మనీలో షరతులతో కూడిన ఉద్యోగ ఎంపిక ధృవీకరణ పత్రం అందించబడుతుందని, మరిన్ని వివరాలకు కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి అధికారిణి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు సెప్టెంబర్ 28న (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు “నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించబడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా రేబిస్ అవగహన వారోత్సవాలు




**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, వి.వి.పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూగజనుల, రేబిస్ అవగాహన సదస్సుమూగ జనుల వారోత్సవాలు, రేబిస్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వి.వి.పాలెం జిల్లా పరిషత్ హైస్కూలు నందు విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎ. అరుణాదేవి, జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎం.డి. సోహెల్ ముఖ్య వక్తలుగా హాజరై విద్యార్థులకు మూగజనుల సమస్యలు, వారి పట్ల సమాజం చూపాల్సిన సానుభూతి, అలాగే రేబిస్ వ్యాధి లక్షణాలు, నివారణా చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల సమన్వయాధికారి ఎన్. సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, కె.ఎన్. చారి, ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నిమజ్జనం



**ఖమ్మం, నేలకొండపల్లి, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** మండలం లోని వివిధ గ్రామాలలో వినాయక విగ్రహాల నిమజ్జనం మూడో రోజు కూడ అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాయగూడెం, నేలకొండపల్లి, చెరువుమాధారం తదితర గ్రామాలలో వినాయక ఉత్సవ కమిటి ప్రతినిధులు అత్యంత వైభవంగా నిమజ్జన కార్యక్రమం చేశారు. రాయగూడెం గ్రామంలో సర్పంచ్ బోయిన వేణు ఆధ్వర్యంలో ఆటా, పాటలతో ఉత్సవం విజయవంతంగా ముగించారు.నిమజ్జన కార్యక్రమంను తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎస్సై శ్రీనివాసరెడ్డి లు పర్యవేక్షించారు.

# ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్" పుస్తక అవిష్కరణ



**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం "ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్" పుస్తక అవిష్కరణ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వేముల రామారావు (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్) రచించిన "ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్" పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి చేత అవిష్కరించబడింది.డిగ్రీ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ పుస్తకం, ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి అద్భుతమైన మార్గదర్శకం. గ్రామర్, వొకాబులరీ, కమ్యూనికేషన్ స్కిల్స్, రైటింగ్ ప్రాక్టీస్ వంటి అంశాలను సులభంగా, ఆసక్తికరంగా వివరించారు. ప్రిన్సిపల్ పుస్తకాన్ని అవిష్కరిస్తూ, రామారావు కృషిని ప్రశంసించారు. "ఈ పుస్తకం మా విద్యార్థుల భవిష్యత్తును ప్రకాశవంతం చేస్తుంది" అని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు అందరూ ఈ సందర్భంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జానకి రామారావు, అధ్యాపకులు, రామా కుమారస్వామి, గాయత్రి, సాగరిక, దీప్తి, చరిత్ర, శైలజ, సూర్యాలక్షి , రాజేష్ కుమార్ , వెంకన్న, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# భక్తిభావం, ఐక్యతకు ప్రతీక గణనాథుడి శోభాయాత్ర

- శాంతియుత వాతావరణంలో నిమజ్జనోత్సావాలను జరుపుకుందాం
- సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ అందరి బాధ్యత
- భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం ఉత్సవాలు
- ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి





**ఖ మ్మంఖ మ్మం, కొత్తగూడెం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** భక్తిభావం, సమాజంలో ఐక్యతను పెంపొందించడానికి వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా జరిగే గణనాథుడి శోభాయాత్ర గొప్ప ప్రతీక అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివ రావు పేర్కొన్నారు. గణనాథుడి నిమజ్జన శోభాయాత్రను పురస్కరించుకుని పట్టణం లోని ప్రకాశం స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తుల జయజయధ్వానాల నడుమ గణనాథుల శోభాయాత్రను ఎమ్మెల్యే కూనంనేని లాంఛనంగా ప్రారంభించారు. ఆ తర్వాత త్రీటౌన్ సెంటర్లో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్దకు చేరుకుని, వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం గోదావరి తీరానికి తరలివెళ్తున్న విగ్రహాలకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఒక్కచోట చేరి ఐక్యంగా జరుపుకునే ఇలాంటి ఉత్సవాలు సామరస్యానికి నిదర్శనమన్నారు. మన సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ రాబోయే తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచిన విఘ్నేశ్వరుడి కృపా కటాక్షాలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు, ప్రజలు సంయమనం పాటిస్తూ శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్, నాగ సీతారాములు, లక్ష్మీప్రసన్న, కోనేరు చిన్ని, లక్ష్మణరావు, యెర్ర కామేష్, దేవాదాయ శాఖ కార్యదర్శి రజని తదితరులు పాల్గొన్నారు.

# శృతి మించుతున్న సంబరాలు

- పండుగలు పేరుతో యువత పక్కదారి పడుతున్న వైనం

**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఇటీవల కాలంలో పండుగలకు వేడుకలకు వివాహాది శుభకార్యాలకు చిన్న చిన్న కార్యక్రమాలకు సైతం డిజె సౌండ్ పేరిట సౌండ్ పొల్యూషన్ సృష్టిస్తున్నారు. గతంలో మైక్ సిస్టం ఉండేది దానివల్ల ఎవరికి ఎంత సౌండ్ పెట్టినా ఇబ్బందికరంగా ఉండేది కాదు. ఈ ఆధునిక సమాజంలో డిజె సౌండ్ సిస్టం ఇతర సౌండ్ సిస్టంలో పెద్ద సౌండ్లతో పెట్టడం వల్ల ఆ కాలనీవాసులకు తీవ్రసావకార్యం ఏర్పడుతుంది. వృద్ధులకు పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తి మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయి. అందువల్ల వేడుకలలో సౌండ్ సిస్టం పెట్టేవారు పోలీస్ శాఖ అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. శృతి మించి సౌండ్ పెట్టి వీధులలో గంటల కొద్ది ఊరేగింపు నిర్వహించి ప్రజలకు ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించిన సంఘటనలు ఈనాడు ఉత్పన్నమవుతున్నాయి. చిన్నపిల్లలకు మెదడుకు సంబంధించిన వ్యాధులతో పాటు, వినికిడి లోపం కూడా ఏర్పడే ప్రమాదం తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు కొందరు చెబుతున్నారు. శృతిమించకుండా పరిమితి స్థాయిలో సౌండ్ సిస్టం పెట్టుకుంటే ఎవరికి అభ్యంతరం ఉండదు . కానీ పెద్ద పెద్ద డాన్సులతో నడి రాత్రి వరకు పిచ్చిపిచ్చి డాన్సులు వేసి ఎదురువారికి నిద్ర భంగం కలిగిస్తున్నారు. రాజకీయ ఊరేగింపులో గాని, దేవత ఊరేగింపులో గాని శృతిమించిన సౌండ్ ని పెట్టకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. శృతి మించితే అరెస్టులు కూడా చేయాల్సిన బాధ్యత ఉంది. ముఖ్యంగా అనుమతి తీసుకొనటువంటి ఏర్పాటు చేసుకునే విధంగా చూడాల్సిన అవసరం ఉంది. పోలీస్ హెచ్చరికలను బేఖాతర్ చేయకుండా సౌండ్ సిస్టం అమలు జరుపుతున్నారు. పర్వదినాలు కావున తమను ఎవరు ఏమి చేయనని వారి ధీమా. దేవత వేడుకల్లో సిస్టం పెట్టుకోవచ్చు గానీ అది మితిమీరి ఉండకూడదు. గతంలో బ్యాండ్ మేళాలతో చిన్న చిన్న మైకులతో ఊరేగింపులు నిర్వహించేవారు. నేడు అ సంస్కృతి కనుమరుగైపోయి పాశ్చాత్య పోకడోలు రావటం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. నిర్వాహకులు గాని ఉత్సవ కమిటీ మెంబర్స్ కానీ సంఘ సేవకులు కానీ ఇబ్బంది కలిగించకుండా చూడాల్సిన అవసరం ఉంది. ఏ మతానికి ఏ కులానికి ఇది అతీతం కాదు. కావున అందరూ రూల్స్ ను అతిక్రమించకుండా తగురీతిలో వేడుకలు నిర్వహించుకుంటే అది అన్ని వర్గాలకు ఆమోద యోగ్యంగా ఉంటుంది. పర్యావరణానికి ఆరోగ్యానికి భంగం కలిగించే గులాలు వంటి రంగులను కూడా నిషేధించాల్సిన అవసరం ఉంది. దీనివల్ల ఆరోగ్య సమస్యలు పెద్దలలో పిల్లలలో కొపం ఉత్పన్నం అయ్యే అవకాశం ఉంది. ఎలర్జీ తోపాటు, శ్వాసకోశ సంబంధమైన వ్యాధులు, శిరోజాలకు సంబంధించిన ఇబ్బందులు కలగవచ్చు. పిల్లలతోపాటు పెద్దలు కూడా తగు జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# ఖమ్మంలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

- జిల్లాస్థాయి పోటీలలో విద్యార్థుల ఉత్సాహం



**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** తెలంగాణ టూరిజం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లాస్థాయి వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు ఘనంగా నిర్వహించారు.జిల్లా టూరిజం ఆఫీసర్ సుమన్ చక్రవర్తి ఆధ్వర్యంలో, డిఐఈఓ రవి బాబు ముఖ్య అతిథిగా, కళాశాల ప్రిన్సిపాల్ గోవింద రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా టూరిజం ఆఫీసర్ సుమన్ చక్రవర్తి మాట్లాడుతూ స్మారక కట్టడాలు, చారిత్రాత్మక కట్టడాలు భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని విద్యార్థులకు అవగాహన కల్పించారు.డిఐఈఓ రవి బాబు మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం ఎంతో గొప్ప చరిత్ర కలిగి ఉన్నాయని, పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.ప్రిన్సిపాల్ గోవింద రావు మాట్లాడుతూ రామప్ప వంటి దేవాలయాలు మన శిల్పకళకు నిదర్శనమని, యునెస్కో గుర్తింపు పొందడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.పాల్గొన్న కళాశాలలు, ఈ పోటీలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏఎస్ఆర్, జిజేసి శాంతినగర్, జీజేసి నయాబజార్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఖమ్మం, జిజేసి ముదిగొండ, జిజేసి సోషల్ వెల్ఫేర్ కూసుమంచి, టిఎంఆర్ జేసి ఖమ్మం, అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ సి ఓఈ ఫర్ గర్ల్స్, సర్వజ్ఞ జూనియర్ కళాశాల, రెజోనెన్స్ జూనియర్ కళాశాల ఖమ్మం తదితర కళాశాలల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు.ఏఎస్ఆర్ కళాశాల సిబ్బంది కృషితో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.బహుమతి ప్రధానోత్సవం చేయనున్నారు. విజేతలకు ఈ నెల 27వ తేదీ ఆదివారం సాయంత్రం లకారం చెరువు ట్యాంక్ బండ్ వద్ద జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

# నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

- విట్స్' ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం







**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలు (స్కిల్స్), కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆకట్టుకునే బాడీ లాంగ్వేజ్‌ను పెంపొందించుకున్నప్పుడే నేటి పోటీ ప్రపంచంలో యువత రాణించగలరని శాసనమండలి సభ్యులు, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని 'విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్' అధినేత కొడిరెక్క ఉమాశంకర్ ఆధ్వర్యంలో 'సమర్థానం' ఎన్జీవో ప్రముఖ ఐటీ సంస్థ 'ఒరాకిల్' సహకారంతో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ మధ్యతరగతి, గ్రామీణ నేపథ్యం కలిగిన విద్యార్థులకు అంతర్జాతీయ సంస్థ ఒరాకిల్ గుర్తింపు పొందిన ఐటీ శిక్షణను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని తొలిమెట్టుగా భావించి కెరీర్‌లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. నేడు స్మార్ట్‌ఫోన్ ద్వారా సమస్త విజ్ఞానం వేలికొనలపై అందుబాటులోకి వచ్చింది. టెక్నాలజీని కేవలం కాలక్షేపానికి పరిమితం చేయకుండా, నైపుణ్యాభివృద్ధికి సాధనంగా మలచుకోవాలని సూచించారు. గ్రామీణ, పేదరికం నేపథ్యమున్న విద్యార్థులు ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ వీడి, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాల వైపు అడుగులు వేయాలన్నారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చి గ్లోబల్ దిగ్గజాలుగా ఎదిగిన సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్ లతో పాటు బోస్టన్ ఎంఐటీ లో స్పేస్ రీసెర్చ్ వైపు దూసుకెళ్తున్న తెలంగాణ బిడ్డ మాలోతు పూర్ణను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా స్వయం సమృద్ధి సాధించాలని, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విట్స్ సంస్థ అధినేత కోడిరెక్క ఉమాశంకర్‌తో పాటు ముఖ్య నాయకులు బలుసు మురళీ కృష్ణ, లింగనబోయిన సతీష్, పగడాల నరేందర్, చీకటి రాంబాబు, ఇతర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూ సర్వే

- **ప్రవేట్ వ్యక్తుల మధ్య పంచాయతీలో తలదూర్చం**
- **భూమే ప్రమాణికంగా భూ సర్వే జరుగుతుంది**
- **వరి పొలాల గట్ల పై నడుస్తూ, రైతులకు అవగాహన కల్పించారు**
- **కొంగర భూ సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్**





**ఖమ్మం, నేలకొండపల్లి, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూ సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. పేర్కొన్నారు. మండలం లోని కొంగర గ్రామంలో జరుగుతున్న భూ సర్వే ను శుక్రవారం పరిశీలించారు. వరి పొలాల బురదలో గట్ల పై నడుస్తూ రైతుల వద్దకు వెళ్లి సర్వే పై అవగాహన కల్పించారు. రైతులు అడిగిన పలు సందేహాలకు, అనుమానాలకు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు భూ సర్వే లో భూవివాదాలకు చెక్ పడుతుందన్నారు.భూమి ఎంత ఉందో అంతే లెక్క అన్నారు. సర్వేకు భూమే ప్రమాణికంఅన్నారు. ఈ సర్వే వలన వేయ్యిళ్లే వరకు కూడ లెక్క మారదన్నారు. రైతులకు మ్యాప్ పట్టాలు అందిస్తామన్నారు. ప్రవేట్ వ్యక్తుల మధ్య పంచాయతీ లో అధికారులు తలదూర్చమని పేర్కొన్నారు. ఏదైనా ఉంటే వారే సమన్వయం చేసుకుని పరిష్కారం చేసుకోవాలని సూచించారు. భూమి ని బట్టి సర్వే జరుగుతుందని అన్నారు. సర్వే సమయంలో ప్రతీ రైతు ఉండాలని సూచించారు. సర్వే పూర్తిగా రైతుల సమక్షంలో ఉంటుందన్నారు. రైతులకు నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. రోపర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో డిజిటల్ సర్వేనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో సెంటు భూమి కూడ తప్పులు జరగదన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పరాస్ కూమార్, సర్వేయర్ ఏడీ రాజేందర్, నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం






**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు మరియు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణు మాధవరావు హాజరై, జిల్లా వ్యాప్తంగా సేవలందిస్తున్న ఫార్మసిస్టులందరికీ ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఔషధాలను అందించడంలో, మందుల సరైన వినియోగంపై రోగులకు అవగాహన కల్పించడంలో మరియు మందుల భద్రతా ప్రమాణాలను పాటించడంలో ఫార్మసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మొత్తం ఆరోగ్య రక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టుల సేవలు ఎంతో విలువైనవని పేర్కొంటూ, ప్రజారోగ్య పరిరక్షణలో వారు మరింత అంకితభావం, బాధ్యతాయుతమైన దృక్పథంతో పనిచేయాలని సూచించారు.ఈ వేడుకల్లో జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రభుత్వ ఫార్మసిస్టులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన కరాటే వేణు

- **క్రీడారంగంలో ఖమ్మం ఖ్యాతిని పెంచుతున్న వేణు సేవలు**
- **మంత్రి పొంగిలేటి చే అభినందనలు అందుకున్న వేణు**



**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** సుమన్ షూటర్స్ అకాడమీ ఇండియా ఉపాధ్యక్షులు కరాటే క్రీడాకారుడు కరాటే వేణు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించటం పట్ల తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చే అభినందనలు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఏప్రిల్ 26న నిర్వహించిన ప్రతిష్టాత్మక కరాటే కార్యక్రమం లో సుమారు 2000 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం నుంచి పాల్గొన్న కరాటి వేణు తన ప్రతిభను కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డులో భాగస్వామ్యంగా నిలిచారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కరాటే వేణు వంటి క్రీడాకారుల్లో ప్రతిభ కనబరుస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటం ఖమ్మం జిల్లాకే గర్వకారణం అన్నారు. కరాటే వేణు సాధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు యువతకు స్ఫూర్తిదాయకమని క్రీడల పట్ల యువతలో ఆసక్తిని పెంపొందిస్తూ మరింత మంది క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వేణు చేస్తున్న కృషి అభినందనీయమని వారు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించే ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భారీ సంఖ్యలో కరాటే క్రీడాకారులు ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం క్రీడార రంగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఖమ్మం నుంచి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్న గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించిన కరాటి వేణును పలువురు క్రీడా అభిమానులు అభినందించారు. క్రీడారంగంలో ఖమ్మం ఖ్యాతిని మరింత పెంచేలా వేణు చేస్తున్న కృషి అభినందనీయమని కృష్ణ ఇమామ్ బాయ్ చల్లా రామకృష్ణారెడ్డి దుర్గాబాయి వట్టి బొమ్మ శ్రీనివాసరెడ్డి మందడపు నాగేశ్వరరావు మొగిలిచర్ల సైదులు ఉపేందర్ విప్ల వ్ ప్రసాద్ ఎయిర్టెల్ నరసారావు తదితరులు పేర్కొన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ వేణు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఖిల్లా ను సందర్శించిన యువ టూరిజం క్లబ్



**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** స్థానిక ఎస్ ఆర్ బి జివిన్ ఆర్ కళాశాల యువ టూరిజం క్లబ్ విద్యార్థులు శుక్రవారం ఖమ్మం లో గల చారిత్రక ఖిల్లా ను సందర్శించారు.రానున్న ఆదివారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని హెరిటేజ్ వాక్ ను నిర్వహించారు. విద్యార్థులు చారిత్రక సాంస్కృతిక వారసత్వ సంపద ను ముందు తరాలకు అందజేయాలని సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.నర్సమ్మ విద్యార్థులకు సూచించారు. అనంతరం వ్యాస రచన, వక్తృత్వ క్విజ్ పోటీ లను ని ర్వహించారు. కార్యక్రమంలో ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డా.ఎం.వి.రమణ అధ్యాపకులు ,డా.ఎం.పిచ్చయ్య,డా.వేణుమాధవ్, హిస్టరీ విభాగ అధ్యాపకులు నాగలక్ష్మి , డా.కె.శ్రీనివాస్,డా అజిత్,డా.వీరన్న ,బంగారి డా రవివర్ధన్,డా.లక్ష్మణరావు నరసింహారావు యూత్ క్లబ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు విద్యార్థులు ముందుండాలి



**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** డిగ్రీ లో చేరిన విద్యార్థులు సామాజిక సేవ లో ముందుండాలని స్థానిక ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ సైన్స్ వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.నర సమ్మ అన్నారు.జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కలిగించారు.సేవాపథకం లక్ష్యాలు వాటి ప్రాధాన్యతలను వివరించారు.కార్యక్రమంలో ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎం.పిచ్చయ్య,డా.ధర్మయ్య ,డా. లక్ష్మణరావు అధ్యాపకులు డా. వై రవివర్ధన్, పి.నరసింహారావు, బి వెంకటేశ్వర్లు, బంగారి ఎం.వి.రమణ, వేణు మాధవ్ నాగలక్ష్మి అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ బీ ఐ టీ లో ఘనంగా గణేష్ నిమర్జన వేడుకలు







**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** స్థానిక ఎస్. బీ. ఐ. టీ కళాశాలలో గణేష్ నిమర్జన వేడుకలు శుక్రవారం కళాశాల ప్రాంగణం లో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. మొదట విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బంది సమక్షం లో గణేష్ శోభా యాత్ర ను నిర్వహించి తదనంతరం నిమర్జన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడును భక్తి శ్రద్ధలతో సాగనంపడం మన ఆచారమని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ ధాత్రి మాట్లాడుతూ తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. గత సంవత్సరం ఖమ్మం పట్టణం ఇదే సమయంలో ఎదుర్కున్న వరద విపత్తులును గుర్తు చేసుకుంటూ ఆ గణేషుడి దీవెనలతో ఖమ్మం ప్రజలు ఈ సంవత్సరం అయినా సుఖ సంతోషాలతో ఉండాలని కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీ చైతన్య వేడుకున్నారు.శోభా యాత్ర లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు అధ్యాపకులు భక్తి ప్రపత్తులతో శుభ యాత్ర లో పాల్గొన్నారని, నిమర్జన కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని ఆ గణనాధునికి వీడుకోలు పలికారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం కార్యక్రమంలో కళాశాలకు చెందిన ఈ.సి. ఈ విభాగం వారు 21,000 రూపాయలకు దక్కించుకున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్, డాక్టర్ ఏ. వి. వి.శివ ప్రసాద్, గంధం శ్రీనివాస్, వివిధ విభాగపు అధినేతలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

శనివారం | హైదరాబాద్
26 - 09 - 2026
www.netisubhodaya.com



# తిరుమలాపురంలో ఉచిత వైద్య శిబిరం

- వర్షాకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : వైద్యులు
- ఇంటింటా పరిశుభ్రత, దోమల నివారణపై అవగాహన





**ఖమ్మం, చింతకాని, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** చింతకాని మండలం తిరుమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, డాక్టర్ సుప్రియ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 160 మంది గ్రామ ప్రజలకు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అనారోగ్య సమస్యలు ఉన్న వారికి వైద్యుల సూచనలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి టాబ్లెట్లు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

**మహిళలు, పిల్లల ఆరోగ్యంపై అవగాహన**

యుక్తవయసు బాలికలు, మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. చిన్నపిల్లలకు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు ఇవ్వకుండా తల్లిదండ్రులు వారితో సమయం గడపాలని, ఆటలు, పుస్తకాలు, మంచి విషయాల ద్వారా పిల్లల జ్ఞానం, ఆలోచనా శక్తిని పెంపొందించాలని సూచించారు.

**వర్షాకాల వ్యాధులపై అప్రమత్తత**

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జలుబు, వాంతులు, విరేచనాలు తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సొంతంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

**నిల్వ నీటిపై పరిశీలన**

వైద్య శిబిరం అనంతరం వైద్య సిబ్బంది, గ్రామ సిబ్బంది కలిసి గ్రామంలోని ఇళ్ల పరిసరాలను పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిని గుర్తించి, దోమల వృద్ధికి అవకాశం లేకుండా వెంటనే నీటిని తొలగించాలని సూచించారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాలు, పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. దోమల నివారణకు డ్రైనేజీ కాలువల్లో పీమోపాస్ వేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రామంలో పారిశుద్ధ్యం, దోమల నివారణ, ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రియ, ఏఎన్ఎంలు రాజ్యం, రేణుక, ఆశా వర్కర్ చాపలమడుగు రాణి, అంగన్వాడీ టీచర్ నాగ సీతారత్నం, చాపలమడుగు దీపిక, గ్రామ పెద్దలు గోగుల నరసింహారావు, పగడాల కోటయ్య, స్వర్ణకంటి రాములు, మడిపల్లి సైదులు, గోగుల పెంటయ్య, గోగుల సంతోషి, నాయుడు వీరభద్రం, మారీదు వెంకటేశ్వర్లు, బండి లక్షి , చాపలమడుగు జోగయ్య, గోదా యల్లమ్మ, బండి ఉద్దండయ్య తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ గార్డ్ వ్యవస్థ వెనుక ఇదీ అసలు కథ

**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** హోమ్ గార్డు వ్యవస్థ అనేది 6, డిసెంబర్, 1946లో బొంబాయిలో పౌర కల్లోలాలు, మతపరమైన అల్లర్లను నియంత్రించడంలో పోలీసులకు సహాయం చేయడానికి హోమ్ గార్డులను తీసుకున్నారు. తదనంతరం, శాంతిభద్రతల పరిరక్షణకు, వరదల, అగ్నిప్రమాదల నివారణ, కరువులు, అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు పోలీసులకు సహాయకుడిగా స్వచ్ఛంద పౌరుల దళం అని పరంతి రక్షాధక్ష అని పశ్చిమ బెంగాల్, విలేజ్ గార్డ్స్, సివిక్ గార్డ్స్ కొన్ని రాష్ట్రాలు ఆమోదించాయి.1962లో చైనా దురాక్రమణ నేపథ్యంలో కేంద్రము, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ ప్రస్తుత స్వచ్ఛంద సంస్థలను ఏకం చేయాలని సూచించింది. అప్పుడు హోమ్ గార్డ్స్ గా పిలువబడే ఆల్ ఇండియా ఫోర్స్ గా ఏర్పడింది. ఈ హోమ్ గార్డ్స్ సర్వీస్ పెరిగి, హోమ్ గార్డులు కూడా పోలీసులకు ఏమాత్రం తేడా లేకుండా పోలీసులతో సమానంగా 24 గంటలు అన్ని విధులు నిర్వహిస్తున్నారు అలాగే అన్ని బందోబస్తులు, ట్రాఫిక్ లో, నైట్ బీట్ లు, అన్ని పోలీస్ విభాగాలలో పోలీస్ లతో సమాన విధి నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది హోమ్ గార్డులు కూడా బలిఅయ్యారు.నేడు హోమ్ గార్డ్స్ వ్యవస్థ పెరిగి నేడు దేశవ్యాప్తంగా 5లక్షల చేరుకుంది. నేడు 5లక్షల హోమ్ గార్డులు కనీస సౌకర్యాలు లేక హోమ్ గార్డుల కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరముగా ఉంది. భారతదేశంలో హోమ్ గార్డు వ్యవస్థ ఉన్నది. ఆ రాష్ట్రంలో ఈలా చేశారు, ఈ రాష్ట్రంలో ఇలా చేశారు, అనీ చెప్పుకోవడమే తప్ప, ఏ రాష్ట్రంలో కూడా హోమ్ గార్డులకు పూర్తిస్థాయిలో చేసింది లేదు. ప్రధానమంత్రి కీ, కేంద్ర హోంశాఖ మంత్రి కి నమస్కరిస్తూ, ఈ హోమ్ గార్డ్స్ వాలంటరీ అను చట్టాన్ని రద్దు చేయాలని హోమ్ గార్డ్స్ కు ఉద్యోగ హోదా కల్పించాలని, హోమ్ గార్డ్స్ కు గ్రూప్–సి, గ్రూప్–డి ఉద్యోగాలు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాము. యావత్ భారతదేశంలో ఉన్న 5లక్షల పైన ఉన్న హోంగార్డుల కుటుంబాలు బాగుపడుతాయి.

# నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- పాలేరు వరద నీటిని గ్రామాల చెరువులకు మళ్లిస్తున్నాం
- అల్పపీడనం నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంతో లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా
- జిల్లాలోని చెరువుల్లో 25 నుంచి 30 శాతం నీటి నిల్వలు అదనపు నీటితో మరింత నీటిని నింపేలా చర్యలు
- పాలేరు రిజర్వాయర్‌లో నీటి మట్టం, కాలువల ద్వారా విడుదలవుతున్న నీటి ప్రవాహాన్ని, అలుగును క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఎగువ ప్రాంతాల నుంచి పాలేరు జలాశయానికి వస్తున్న వరద నీటిని జిల్లాలోని చెరువులకు మళ్లిస్తూ, నీటిని వృథా కాకుండా సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గం లోని పలు మండలాలలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయాన్ని కలెక్టర్ సందర్శించి, రిజర్వాయర్‌లో నీటి మట్టం, కాలువల ద్వారా విడుదలవుతున్న నీటి ప్రవాహం, అలుగు వద్ద నీటి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులను, కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని అధికారులు తమ తమ పరిధిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లాలోని పలు చెరువుల్లో 25 నుంచి 30 శాతం వరకు నీరు చేరిందని కలెక్టర్ తెలిపారు. పాలేరు జలాశయానికి చేరుతున్న అదనపు నీటిని కూడా ప్రణాళికాబద్ధంగా జిల్లాలోని చెరువులకు మళ్లిస్తున్నామని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ, పాలేరు పాతకాలువ, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, మంచుకొండ ఎత్తిపోతల పథకంతో పాటు జిల్లాలోని ఇతర ఎత్తిపోతల పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చి, అవసరమైన ప్రాంతాలకు నీటిని తరలించేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. పాలేరు రిజర్వాయర్‌లో నీటి నిల్వలను నిర్దేశిత స్థాయిలకు అనుగుణంగా నిర్వహిస్తూ, అదనపు నీటిని చెరువులకు మళ్లించే కార్యాచరణను ఇప్పటికే రూపొందించామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత నీటి ప్రవాహాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని చెరువుల నీటి నిల్వలను పెంచేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పాలేరు రిజర్వాయర్ ద్వారా చెరువులను నింపే అవకాశం ఉందని, నీటి లభ్యత, ప్రవాహం, స్థానిక పరిస్థితుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.జిల్లాలో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నీటి వనరులను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న నీటిని రాబోయే సద్వినియోగం చేసుకునేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అల్పపీడనం నేపథ్యంలో జిల్లాలోని మండల స్థాయి అధికారులు, మున్సిపల్ అధికారులు తమ పరిధిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, నీరు నిలిచే ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు జేసీబీలు, ఇతర అవసరమైన యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అవసరమైన పునరావాస కేంద్రాలను గుర్తించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతానికి వర్షాల ప్రభావం పెద్దగా ఇబ్బందులు కలిగించనప్పటికీ, వాతావరణ హెచ్చరికలు పూర్తిగా ముగిసే వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షాలు, వరదల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. రెండురోజుల నుండి కురిసిన వర్షాల వలన పత్తి, మిర్చి, వరి తదితర పంటలు సాగు చేసిన రైతులకు కొంత ఉపశమనం కలిగించాయని కలెక్టర్ తెలిపారు. అయితే వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్‌లో వ్యవసాయ రంగంలో పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లోనూ మారుతున్న వర్షపాత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులు, వర్షపాత పరిస్థితులు, నేల స్వభావం ఆధారంగా పంటల ఎంపికపై వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పాలేరు జలాశయానికి వస్తున్న నీటి ప్రవాహం, రిజర్వాయర్‌లో నీటి మట్టం, కాలువల ద్వారా విడుదలవుతున్న నీటి స్థాయిలను పరిశీలించేందుకే క్షేత్రస్థాయిలో పర్యటించామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన నీటినీ సాధ్యమైనంత సమర్థవంతంగా వినియోగించుకునేలా అవసరమైన నిర్ణయాలు తీసుకున్నామని, చెరువులకు నీటిని మళ్లించే ప్రక్రియను అధికారులు సమన్వయంతో కొనసాగిస్తున్నారని వివరించారు.పాలేరు జలాశయంలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సాగునీరు, తాగునీటి అవసరాలు, చెరువుల నింపుదల వంటి అంశాలను సమన్వయంతో నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కొంగర, కూసుమంచి మండలం ఈశ్వర మాధారం గ్రామంలలో కొనసాగుతున్న భూ రీ–సర్వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి భూ రీ–సర్వే ఉద్దేశ్యం, చేపడుతున్న ప్రక్రియపై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలు, అనుమానాలను అడిగి తెలుసుకుని, వాటిని నివృత్తి చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పరాస్ కుమార్, నీటిపారుదల శాఖ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వేయర్ ఎడీ రాజేందర్, డీఈఈ రమేశ్ రెడ్డి, కూసుమంచి తహసీల్దార్ సైదులు, నేలకొండపల్లి తహసీల్దార్ రాంప్రసాద్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ వినేంద్రర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్ లు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

- పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇరువర్గాలపై కేసులు
- అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు



**ఖమ్మం, కొత్తగూడెం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** గణేష్ నిమజ్జన బందోబస్తు విధుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సిబ్బంది నిమగ్నమై ఉన్న సమయంలో, శుక్రవారం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కుటుంబ వివాదానికి సంబంధించి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పరస్పరం దూషించుకోవడంతో పాటు దాడులకు పాల్పడటమే కాకుండా, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిని నెట్టివేసి వారి విధులకు ఆటంకం కలిగించిన ఘటనపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు.కొరదల కుమార్ అతని భార్య వినోదకు సంబంధించిన కుటుంబ వివాదం నేపథ్యంలో ఇరువర్గాల వారు కొత్తగూడెం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ క్రమంలో మాటామాట పెరిగి పరస్పరం దూషించుకోవడంతో పాటు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో దున్నపోతుల రాజు అనే వ్యక్తిపై ఇటుక, రాయితో దాడి చేయడంతో ముక్కుపై రక్తగాయం అయినట్లు ఫిర్యాదు అందింది. అలాగే వెంకటమల్లు అనే మహిళను కొంతమంది వ్యక్తులు జుట్టు పట్టుకుని, చేతులతో కొట్టినట్లు మరో ఫిర్యాదు అందింది. ఇరువర్గాల మధ్య పరస్పరం బెదిరింపులు, దూషణలు జరిగినట్లు ఫిర్యాదుల్లో పేర్కొన్నారు.ఘర్షణను అదుపు చేసే క్రమంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను సైతం ఇరువర్గాల వారు నెట్టివేసి, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వారి విధులకు ఆటంకం కలిగించడం జరిగింది.ఈ ఘటనపై అందిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి ఆటంకం కలిగించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ప్రమాద ప్రాంతాల్లో తక్షణ, దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలి
- జాయింట్ ఇన్‌స్పెక్షన్ సిఫార్సుల అమలుకు అధికారుల బాధ్యతలు నిర్దేశించాలి
- రోడ్డు భద్రతా సామగ్రి కొనుగోలులో ప్రమాణాలు, స్పెసిఫికేషన్లు పరిశీలించాలి
- ప్రతి రోడ్డు ప్రాంతంలో చేపట్టిన చర్యలకు ముందు, తర్వాత ఫొటోలతో నివేదిక సిద్ధం చేయాలి
- శ్రీశ్రీ సర్కిల్ వద్ద ప్రమాదాలు నియంత్రించేందుకు కార్యాచరణ ప్రణాళిక
- రోడ్డు భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో రోడ్డు భద్రతపై సమీక్షించారు.జిల్లాలోని వివిధ ప్రమాదకర, సున్నితమైన రహదారి ప్రాంతాల పరిస్థితిని జిల్లా కలెక్టర్ సమీక్షించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతకు అవసరమైన సామగ్రి, పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఇతర జిల్లాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన వర్క్ ఆర్డర్లను పరిశీలించి, అక్కడ వినియోగించిన సామగ్రి స్పెసిఫికేషన్లు, ప్రమాణాలను క్రాస్ చెక్ చేసి, అదే తరహా స్పెసిఫికేషన్లతో అవసరమైన సామగ్రికి ఆర్డర్లు ఇవ్వాలని ఆదేశించారు.గత సమావేశంలో సూచించిన మేరకు ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి, తక్షణ, దీర్ఘకాలిక చర్యలను ప్రతిపాదించాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ ఇన్‌స్పెక్షన్ అనంతరం చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర కన్సాలిడేటెడ్ నివేదికను సిద్ధం చేయాలని అన్నారు. జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో చేసిన ప్రతి సిఫార్సుకు సంబంధిత అధికారుల బాధ్యతను నిర్దేశించి, ప్రతిపాదించిన చర్యలను రహదారులపై పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్డు భద్రతకు సంబంధించి ఇంజినీరింగ్ చర్యల్లో భాగంగా రంబుల్ స్ట్రిప్స్, పాదచారుల క్రాసింగ్ మార్కింగ్, బ్లింకర్లు, సెంటర్, ఎడ్జ్ లైన్లు, రోడ్ స్టడ్స్, అవసరమైన హెచ్చరిక సూచిక బోర్డుల ఏర్పాటును పూర్తి చేయాలని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను నిరంతరం కొనసాగించాలని, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.ప్రతి రోడ్డు ప్రాంతంలో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టే ముందు, చర్యలు పూర్తయిన తర్వాత ఫొటోలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారుల పరిధిలో అవసరమైన అన్ని రోడ్డు భద్రతా చర్యలను సంబంధిత ఎన్‌హెచ్ అధికారులు చేపట్టేలా సమన్వయం చేయాలని అన్నారు.ఎన్‌టీఆర్ సర్కిల్ నుంచి శ్రీశ్రీ సర్కిల్ వరకు అవసరమైన రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినందున రోడ్డు మార్కింగ్ పనులను కూడా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. శ్రీశ్రీ సర్కిల్ వద్ద క్రిస్‌క్రాస్‌గా జరుగుతున్న వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన పనులను అత్యంత సీరియస్‌గా చేపట్టాలని, ఒకరిపై మరొకరు నెపం మోపడం వల్ల సమస్య పరిష్కారం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో గుర్తించిన సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించాలని అన్నారు. రహదారులపై చేపట్టాల్సిన ప్రతి మార్పు, మెరుగుదల, భద్రతా చర్యలను ముందుగానే కాగితంపై స్పష్టంగా నమోదు చేయాలని అన్నారు. ఏ ప్రాంతంలో ఏ పని ఎందుకు చేపట్టాలి, దానికి అవసరమైన చర్యలు ఏమిటి అనే వివరాలతో ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి జాయింట్ ఇన్‌స్పెక్షన్‌కు సంబంధించిన రహదారి వివరాలను, సమస్య ఉన్న ప్రాంతాల ఫొటోలను, గుర్తించిన లోపాలను, అవసరమైన సిఫార్సులను పొందుపరిచి సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కేవలం సమస్యలను గుర్తించడం కాకుండా, వాటికి పరిష్కార మార్గాలను కూడా నివేదికలో స్పష్టంగా సూచించాలని అన్నారు. ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశ్రీ సర్కిల్ వద్ద అవసరమైన రెండు సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్లకు సంబంధించిన డిజైన్లను తుది రూపంలో సిద్ధం చేసి, పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఆర్ గార్డెన్స్ పరిసరాల్లో రహదారి భద్రతకు, వాహనాల రాకపోకలకు ఆటంకంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.రోడ్డు భద్రత కోసం కొనుగోలు చేసే అన్ని రకాల సామగ్రి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తక్కువ నాణ్యత కలిగిన సామగ్రి వల్ల రోడ్డు భద్రతా చర్యల ఉద్దేశ్యం నెరవేరదని, కొనుగోలుకు ముందే నాణ్యత, స్పెసిఫికేషన్లను పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు, ఇతర భద్రతా సమస్యలను పోలీసు శాఖ క్షేత్ర స్థాయిలో గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను ప్రతిపాదించాలని కలెక్టర్ సూచించారు. సమస్యలను గుర్తించడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు, కార్యాచరణ ప్రణాళికను సంబంధిత శాఖలకు అందించాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు పక్కన వాహనాల పార్కింగ్ అస్తవ్యస్తంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ పార్కింగ్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. బెంగుళూరు, ఇతర నగరాల్లో అమలు చేస్తున్న పార్కింగ్ విధానాలను పరిశీలించి, ఖమ్మం నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో కూడా నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. నిర్ణయించిన పార్కింగ్ ప్రాంతాలకు వెలుపల వాహనాలను నిలిపితే వాటిని తొలగించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగరంలోని షాపింగ్ మాల్స్, పెద్ద ఆసుపత్రులు, తదితర వాణిజ్య, ప్రజా వినియోగ సంస్థల్లో తగినంత పార్కింగ్ సదుపాయం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు.రోడ్డుపై వాహనాలు నిలిపే పరిస్థితి ఏర్పడకుండా ఆయా సంస్థల యాజమాన్యాలతో సమన్వయం చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్‌సైడ్ పార్కింగ్ వల్ల అధిక సమస్యలు ఎదురవుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సమస్య నివారణకు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమైన రహదారుల పక్కన రోడ్‌సైడ్ పార్కింగ్ లేకుండా చూడాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వాహనాలు నిలపకుండా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి రామానుజమ్, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా. రామారావు, జిల్లా రవాణాధికారి జగదీష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, డిఈఓ సదానందం, ఎన్హెచ్ఏఐ పిడి దివ్య, మునిసిపల్ కమీషనర్ లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టిసి ఎన్నికల్లో ఐఎన్టీయుసి బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్





**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** అంతర్జాతీయ ఫార్మసిస్ట్స్ డే సందర్భంగా వెంకటేశ్వరనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టులను ఘనంగా సన్మానించారు.వెంకటేశ్వరనగర్ ఫార్మసిస్ట్ ముదసర్, శ్రీనివాస నగర్ ఫార్మసిస్ట్ రజితలను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐ. దేవిశ్రీ,సూపర్ వైజర్ జడ్.ఎస్. జయపాల్, హెచ్.ఈ.ఓ. వీరన్న ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని వైద్యాధికారి డాక్టర్ ఐ దేవిశ్రీ పేర్కొన్నారు. వైద్యులు సూచించిన మందులను ప్రజలకు సక్రమంగా అందించడంతో పాటు, మందుల వినియోగంపై అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టులు ముఖ్యమైన బాధ్యతను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు సౌజన్య, హసీనా, స్వాతి, సిస్టర్లు శారద, ప్రసన్న, రహీంబి, కావ్య, శశి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయండి

- తిరుమలయపాలెం మండలంలో మోటార్ సైకిల్ ల భారీ ర్యాలీ 16 గ్రామాలలో గ్రూప్ మీటింగ్ ప్రచారం



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** తిరుమలాయపాలెం మండలంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలు జయప్రదం కోరుతూ బచ్చోడు,రాజారం, జూపెడ, కాకరకాయ, రఘునాధపాలెం హస్నాబాద్, బంధంపల్లి,బీరోలు, ఎలువారిగూడెం, ధమ్మాయిగూడం, పిండిప్రోలు, తిరుమలయపాలెం, కేశవాపురం, తిప్పారెడ్డిగూడెం, పాతర్లపాడు,జింకలగూడెం తదితర గ్రామాలలో దాదాపు 60 మోటార్ సైకిల్ తో విస్తృతంగా ప్రచారం చేయటం జరిగింది ఈ సందర్భంగా అఖిలభారత రైతుకూలి సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 28న సోమవారం నాడు పేమిలియన్ గ్రౌండ్ నుండి డిగ్రీ కాలేజ్ మైదానంలో వరకు రైతు కూలీలు భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని ఆ బహిరంగ సభను మండల ప్రజలు వేలాది మందిరి పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వీరస్వామి, అచ్చ ఉప్పలయ్య నాయకులు నాగయ్య, బ్రహ్మచారి,పట్టాభి,షబ్బీర్,మాగి లక్ష్మణ్, రాకేష్,వీరన్న దాదాపు 100 మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

## ప్రపంచ కృతజ్ఞతా దినోత్సవ శుభాకాంక్షలలు

- 40 ఏళ్ల ప్రస్థానాన్ని 'కృతజ్ఞత'తో తడిపిన టీజేఏసీ ఖమ్మం జిల్లా చైర్మన్ మందడి ఇజ్రాయిల్




**తిరుమ లాయ పాలెం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** రాజకీయాల్లో పదవి వస్తే చాలు.. పాత మిత్రులను, నడిపించిన గురువులను, నడిచివచ్చిన దారులను మర్చిపోవడం నేటి తరం ఫ్యాషన్! 'నేను' అనే అహంకారం రాజ్యమేలే చోట, 'మనం' అనే సంస్కారాన్ని గుర్తు చేయడం ఈ కాలంలో అత్యాశే అవుతుంది. కానీ, ఇందుకు భిన్నంగా ఖమ్మం సామాజిక, రాజకీయ యవనికపై ఒక అరుదైన, హృదయాన్ని తాకే దృశ్యం ఆవిష్కృతమైంది. 'ప్రపంచ కృతజ్ఞతా దినోత్సవం' (వరల్డ్ గ్రాటిట్యూడ్ డే) అనే ఒక అంతర్జాతీయ సందర్భాన్ని పురస్కరించుకుని, తన నాలుగు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ టీజేఏసీ ఖమ్మం జిల్లా చైర్మన్ మందడి ఇజ్రాయిల్ ప్రకటించిన కృతజ్ఞతలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి.

**సుబ్లేడు గ్రామం నుండి జిల్లా టీజేఏసీ చైర్మన్ పీఠం వరకు**

మందడి ఇజ్రాయిల్ ప్రయాణం పూలపాన్పు కాదు. అది సుబ్లేడు గ్రామానికి సర్పంచ్‌గా మొదలైన ఒక సాధారణ ప్రజా ప్రస్థానం. నాటి పల్లె రాజకీయాల నుండి నేటి జిల్లా స్థాయి టీజేఏసీ చైర్మన్ వరకు ఆయన నడిచిన నలభై ఏళ్ల బాటలో ఎన్నో ముళ్లు, మరెన్నో రాళ్లు. అయితే, ఈ సుదీర్ఘ ప్రయాణంలో తను సాధించిన ప్రతి విజయానికి, నిలబడ్డ ప్రతి మలుపు వెనుకా ఇతరుల త్యాగాలు, సహకారాలు ఉన్నాయనే నిజాన్ని ఆయన బహిరంగంగా ఒప్పుకోవడం ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి అద్దం పడుతోంది. "నేను ఇవాళ ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం నా ఒక్కడి సత్తా కాదు, చిన్ననాటి నుండి నా వెనుక నిలిచిన వందల మంది అండ" అని ఇజ్రాయిల్ చెప్పిన మాటలు రాజకీయాల్లో ఇంకా కాస్త మానవత్వం మిగిలే ఉందనే నమ్మకాన్ని కలిగిస్తున్నాయి.

**పోలీస్ లాఠీకి, మీడియా కలాలకు, అందరికీ 'సలాం'**

సాధారణంగా నాయకులు తమకు సీటిచ్చిన పెద్దలకో, ఓట్లేసిన ప్రజలకో ధన్యవాదాలు చెప్పి సరిపెడతారు. కానీ, టీజేఏసీ చైర్మన్ ఇజ్రాయిల్ మాత్రం ఒక అడుగు ముందుకు వేశారు. రాజకీయాల్లో తనను నడిపించిన పెద్దలు, తోటి నాయకులతో పాటు పాలనా యంత్రాంగంలోని అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కొన్నిసార్లు ప్రజాపోరాటాల్లో ముఖాముఖి తలపడాల్సి వచ్చినా, నిరంతరం శాంతిభద్రతలను కాపాడే పోలీస్ శాఖ వారికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పడం విశేషం. ఇక ప్రజా సమస్యలపై తాము చేసే పోరాటాలను ఎలుగెత్తి చాటుతూ, తన రాజకీయ ఎదుగుదలకు నిశ్శబ్ద వంతెనలుగా నిలిచిన మీడియా మిత్రులను (జర్నలిస్టులను) ఆయన సగర్వంగా స్మరించుకోవడం పట్ల ప్రెస్ క్లబ్ వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది.ఒకప్పుడు రాజకీయాల్లో విలువలు ఉండేవి, కృతజ్ఞతలు ఉండేవి. ఇప్పుడు అంతా స్వార్థమయం అయిపోయిన తరుణంలో, మందడి ఇజ్రాయిల్ చేసిన ఈ 'గ్రాటిట్యూడ్' ప్రకటన సమాజానికి ఒక మంచి సందేశం. సర్పంచ్‌గా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను, పాత మనుషులను గుండెల్లో పెట్టుకుని.. 'నా ఎదుగుదలకు కారణం మీరు' అని అందరినీ కలుపుకుంటూ ఆయన చేసిన ఈ ప్రకటన భవిష్యత్ తరాల నాయకులకు ఒక పాఠం. ఎదిగిన కొద్దీ ఒదగడం అంటే ఇదేనేమో.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

- మదీనాగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రాజు యాదవ్
- హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్





**మదీనాగూడ డివిజన్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** మదీనాగూడ డివిజన్ పరిధిలోనిది జనసంఘ్ నాయకులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు,పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 111వ జయంతి సందర్భంగా,చిత్రపటానికి పుష్పాంజలి ఘటించడం జరిగింది,అనంతరం మైత్రినగర్ పార్క్ లో"ఏక్ పేడ్ మాకే నామ్" నినాదంతో మొక్కలు నాటడం జరిగింది,ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి,బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ,అంత్యోదయ భావనకు, ఏకాత్మ మానవవాద సిద్ధాంతానికి రూపకర్తగా నిలిచి, భారతీయ రాజకీయ, సామాజిక ఆలోచనా రంగంపై తనదైన ముద్ర వేసిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్,సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే ఆయన ఆలోచనలను స్మరించుకుంటూ,రానున్న రోజుల్లో బీజేపీ బలోపేతం కోసం ప్రతీ ఒక్క బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి అని తెలిపారు,ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కలివేముల మనోహర్,మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రావు, రవి గౌడ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆళ్ల వరప్రసాద్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి సురేష్ కురుమ, బీజేపీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ పాత్రో , మోహన్ ముదిరాజ్, రాజు గౌడ్ , శివాజీ , అశోక్ ముదిరాజ్ ,శేఖర్ ముదిరాజ్, రామ్ రెడ్డి , రాజు , స్వామి , నాగేష్ , అమర్నాథ్ రెడ్డి, వెంకటేష్ , మొగలప్ప , లక్ష్మణ్, కిరణ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# దత్తసాయి నగర్ మియాపూర్ లో అత్యంత వైభవంగా గణేష్ చతుర్థి వేడుకలు ..

- దొప్పలపూడి రవికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం కార్యక్రమం ..



**మియాపూర్ , సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, 11వ రోజున మియాపూర్ లోని దత్తసాయినగర్ కాలనీలో దొప్పలపూడి రవికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రసాద్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ , అలాగే ప్రసాద్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ, విఘ్నేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో ప్రతీ కుటుంబానికి ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సమృద్ధి లభించాలని, సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు.దత్తసాయి నగర్ వినాయక మండపం జరిగిన ఈ వేడుకలు భక్తి, సంప్రదాయం మరియు సమైక్యతకు ప్రతీకగా నిలిచాయి. యువత, మహిళలు, స్థానిక ప్రజలు, కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు తో పాటు ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఫౌండేషన్ బృందం సభ్యులు, స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు బాషా, సురేందర్, పరమేశ్వరరావు, శ్రీనివాస్, ప్రసాద్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకటరావు, ప్రసాద్, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, ఎం.ఆర్.కె. చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వరుణ్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జా రవికుమార్, సతీష్, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, యశ్వంత్, నాని లతో పాటు ఇతర కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కనకమామిడి నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు ..

## - పాల్గొన్న ప్రముఖులు..





**శేరిలింగంపల్లి , సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ప్రముఖ వ్యాపార వేత్త, సంఘ సేవకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనక మామిడి నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు హఫీజ్ పేట్ లోనీ వారి నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి పి సి సి జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ హాజరై నరేందర్ గౌడ్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలింగ్ గౌతమ్ గౌడ్, నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, శ్రీనివాస్, రాము గౌడ్, ఏ. శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రామ్ చందర్ గౌడ్, వెంకట్ జెమినీ, దేవేందర్ ముదిరాజ్, పాండు ముదిరాజ్, వినయ్ గౌడ్, రాజేశ్ ,పింటూ, ప్రవీణ్, విష్ణు, భాస్కర్, లింగం తదితరులు పాల్గొని భారీ గజమాల మెడలో వేసి, శాలువాలతో సత్కరించి, బొకే లు , పూల మొక్కలు అందిందించి కనకమామిడి నరేందర్ గౌడ్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలనీ ఆకాంక్షించారు. పెద్దలు ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ స్పందిస్తూనా జన్మదిన వేడుకల కి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ నా హృదయ పూర్వక ధన్యవాదములు అని తెలిపారు.

# భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ లతో సమన్వయ సమావేశం

- పాల్గొన్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి




**రాజేంద్ర నగర్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** పత్తికుంట రాజేంద్రనగర్ లో వినాయక చవితి మొదలుకొని అనంత చతుర్దశి చివరి రోజు వరకు వేలాది విగ్రహాలు లక్షలాది భక్తులు వివిధ డిపార్ట్మెంట్ లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిమజ్జన కార్యక్రమాన్ని చేయడం జరిగింది అందులో భాగంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి నగరమంతా పర్యటిస్తూ మన ప్రాంతమైనటువంటి పత్తి గుంటకు రావడం జరిగింది భక్తులను ఉద్దేశించి గణేష్ మండపాలను ఉద్దేశించి వారు మన యొక్క సంప్రదాయాన్ని మరువకుండా భక్తిశ్రద్ధలతో సమన్వయంతో నిమజన కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై శ్రీధర్ మైలాడిదేపల్లి డివిజన్ కన్వీనర్ బొమ్మరాజు నరసింహ రాజేంద్రనగర్ డివిజన్ జాయింట్ కన్వీనర్ బాలకృష్ణ ఈ వేణుగోపాల్ హంసరాజ్ శివకుమార్ రఘు మారెడ్డి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విభిన్నమైన ప్రేమకథాంశంతో 'సోల్ లవ్' వెబ్ సిరీస్ ప్రారంభం



**హైదరాబాద్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** టాలీవుడ్ స్టూడియో ప్రొడక్షన్స్ పతాకంపై విభిన్నమైన కథాంశంతో తెరకెక్కబోతున్న నూతన వెబ్ సిరీస్ 'సోల్ లవ్' పూజా కార్యక్రమాలు బుధవారం సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. చిత్ర యూనిట్ సభ్యులు మరియు ముఖ్య అతిథుల సమక్షంలో ఈ వెబ్ సిరీస్ అట్టహాసంగా ప్రారంభమైంది. ముద్దాడ శ్రీనివాస మరియు కె.జి.ఎఫ్.శ్రీకాంత్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్న ఈ వెబ్ సిరీస్‌ను సత్య మార్కా, నూపూర్ ముఖర్జీ నిర్మిస్తున్నారు. నూపూర్ ముఖర్జీ, జోయా, కె.జి.ఎఫ్. శ్రీకాంత్, ముద్దాడ శ్రీనివాస ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకులు ముద్దాడ శ్రీనివాస, కె.జి.ఎఫ్.శ్రీకాంత్ మాట్లాడుతూ "ఈ రోజుల్లో ప్రేక్షకులు వినూత్నమైన కథాంశాలను ఆదరిస్తున్నారు. దానికి అనుగుణంగానే ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఒక మంచి కాన్సెప్ట్‌తో 'సోల్ లవ్'ను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నాం. నేటి కాలానికి తగ్గట్టుగా, అందరికీ కనెక్ట్ అయ్యే అంశాలతో రూపుదిద్దుకుంటున్న ఈ సిరీస్ ఖచ్చితంగా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది" అని తెలిపారు. నిర్మాతలు సత్య మార్కా, నూపూర్ ముఖర్జీ మాట్లాడుతూ "టాలీవుడ్ స్టూడియో ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ చాలా ప్రత్యేకమైనది. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ వెబ్ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నాం. రెగ్యులర్ షూటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు 'సన్ రోజ్ టీవీ' యూట్యూబ్ ఛానల్ ద్వారా వీక్షకులకు అందించబోతున్నాం" అని పేర్కొన్నారు. ఈ వెబ్ సిరీస్‌కు రిషి ముఖర్జీ, శిరీష్ షిండే ఛాయాగ్రహణం అందిస్తుండగా, టాలీవుడ్ స్టూడియో ప్రొడక్షన్స్ సంస్థే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా నిర్వహించనుంది. ఈ వెబ్ సిరీస్ కు పిఆర్ఓ డా.సునీల్ కుమార్ యాంద్ర (స్కై రైటింగ్స్).

# వినాయక నిమజ్జన స్వాగత వేదిక వద్ద పోలీసు అధికారులకు సన్మానం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన స్వాగత వేదిక వద్దకు ముఖ్య అతిథులుగా వచ్చిన రాజేంద్రనగర్ సహాయ పోలీసు కమిషనర్ శ్రీనివాస్ కు భాగ్యనగర్ ఉత్సవ సమితి కేంద్ర సంఘ సభ్యుడు నారగూడెం మల్లారెడ్డి కండువాతో సన్మానించారు. వాహనాల రద్దీ విభాగ వృత్త పరిశీలకుడు కిరణ్ ను, ఉప పరిశీలకులను కూడా సన్మానించారు. సహాయ పోలీసు కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత పదకొండు రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు అందుకుని ఈ రోజు వినాయక సాగరం వైపు పయనిస్తూ గంగమ్మ ఒడిలోకి నిమజ్జనం అవుతున్న గణపతి మండపాల కార్యకర్తలు అందరూ ప్రశాంతంగా ఓపికతో నిమజ్జనం జరుపుకోవాలని, ప్రజలకు, భక్తులకు సహకరించాలని, సహనంతో వ్యవహరించాలని తెలిపారు. గణేశ్ ఉత్సవ సమితి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రణవ భక్త సమాజం అధ్యక్షుడు మోండ్ర నర్సింహ, పదాధికారులు పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, సనివెల్లి కృష్ణ, కె హరినాథ్, గండయ్య, ఎస్ బి హరినాథ్, మోండ్ర కొమురయ్య, కొలన్ సుభాష్ రెడ్డి, ప్రముఖ సామాజిక సేవా సభ్యులు మ్యాడం మధుసూదన్, జయానంద్ రెడ్డి, కిరణ్ చారి, కాకులారం కృష్ణ, సుధాకర్ రెడ్డి, వనం నర్సింహ, సోమారం రాజ్ కుమార్, వివేకానంద యువజన సంఘ అధ్యక్షుడు సులిగే మహేందర్, సులిగే విజయ్ కుమార్, శివ కుమార్, నేతాజీ యువజన సంఘ అధ్యక్షుడు సులిగే వెంకటేష్, సభ్యులు నల్లింగ్ రాజేందర్, శ్రీశైలం, జగన్, నల్లింగ్ విజయ్, మహేందర్ సాబాధ విజయ్ కుమార్, గౌరిగే రాజు, సోమనాథ్ రెడ్డి, విశ్వనాధ్ రెడ్డి మణికంఠ భజరంగ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భక్తులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజల ఆరోగ్య సేవల్లో ఫార్మసిస్టుల పాత్ర అమూల్యం : గుంటుపల్లి శ్రీనివాసరావు

- **అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా, ఫార్మాసిస్ట్ లకు ఘన సన్మానం**

**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో ప్రభుత్వ ఆయుష్ వైద్యశాలల్లో సేవలందిస్తున్న ఫార్మసిస్టులను ఘనంగా సన్మానించారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జయపాల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఫార్మసిస్ట్ జి. వీరయ్య కి, ప్రభుత్వ హోమియో వైద్యశాల ఫార్మసిస్ట్ జయశ్రీ కి, ప్రభుత్వ యునాని వైద్యశాల ఫార్మసిస్ట్ సూర్యకళ కి ఇటీవల పదవీ విరమణ పొందిన ఫార్మసిస్ట్ ఆయుష్. ప్రకాష్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల సేవలు ఎంతో కీలకమని, వైద్యులతో సమన్వయంతో పనిచేస్తూ మందుల నాణ్యత, నిల్వ, పంపిణీతో పాటు రోగులకు మందుల విని యోగంపై అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఫార్మసిస్టులు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొంటూ, అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఫార్మసిస్టు సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ప్రకాష్ రావు , ఆయుష్ ఫార్మసిస్ట్ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి వీరయ్య , జిల్లా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్ , యునాని వైద్యాధికారి డాక్టర్ సుధాకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.






# మానవత్వాన్ని చాటిన ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 25, నేటి శుభోదయ :** ఖమ్మం వాకర్స్ పేరడైజ్ లో రెగ్యులర్ గా వాకింగ్ చేసే ఏసిపి తిరుపతిరెడ్డి వాకర్స్ అందర్నీ పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ అందరిని ఉత్సాహపరుస్తూ ఉంటాడు. శుక్రవారం ఉదయం తిరుపతి రెడ్డి ఎప్పటిలాగే వాకింగ్ చేస్తూ నూర్ అహ్మద్ అనే వాకర్ క్రింద కూర్చుని ఉండటాన్ని గమనించి అతనిని ఏమైందని పలకరించగా ఆరోగ్యం బాగాలేదని చెప్పడంతో ఆ వ్యక్తికి హార్ట్ స్ట్రోక్ వచ్చిందని అనుమానంతో తిరుపతి రెడ్డి వెంటనే తన కారులో డ్రైవర్ని ఇచ్చి అక్షర హాస్పిటల్ కి పంపించడంతో అక్షర హాస్పిటల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ మేజర్ హార్ట్ స్ట్రోక్ గా నిర్ధారించి వెంటనే రెండు స్టంట్ లు వేసి ప్రాణాపాయం నుంచి ఆ వ్యక్తిని కాపాడారు. మానవత్వంతో ఆగి పలకరించి సమస్యను తెలుసుకొని సమయానికి హాస్పటల్ కి పంపించి నూర్ అహ్మద్ ప్రాణాలు కాపాడిన ఏసిపి తిరుపతి రెడ్డి నిఏసిపి రమణ మూర్తి డాక్టర్ కన్నెగంటి శివరామకృష్ణ వాకర్స్ పేరడైజ్ సభ్యులు లింగాల రవికుమార్, పలువురు వాకర్స్ అభినందించారు.




FNCC

నమస్కారం...మన ఫిలింనగర్ కల్చర్ సెంటర్ (FNCC) లో మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ గా మరియు రెండుసార్లు కల్చరల్ కమిటీ చైర్మన్ గా ప్రస్తుతం అడిషనల్ కల్చరల్ కమిటీ చైర్మన్ అనేక సేవలు కమిటీ మెంబర్స్ మరియు సభ్యుల సహాయ సహకారాలతోటి అనేక కార్యక్రమాలు చేసిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను.ఈసారి ఈనెల 27వ తేదీ ఆదివారం రోజు జరగబోయే ఎన్నికల్లో జాయింట్ సెక్రెటరీ గా పోటీ చేస్తున్నాను. కొండేటి సురేష్ అనే పేరుతో ఉండే నా EVM NO. 3 కి మీరు వేసే ఓటుతో గెలిచిన తర్వాత గతంలో కంటే ఎక్కువగా కష్టపడి FNCC అభివృద్ధికి కృషి చేస్తారని తెలియజేసుకుంటున్నాను. కాబట్టి మీ అమూల్యమైన ఓటును నాకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరుకుంటున్నాను
మరొక్కసారి గుర్తు చేస్తున్నాను నా EVM NO. 3 కి మాత్రం తప్పకుండా మీరు ఓటు వేయాలని అలాగే మన FNCC లో మీకు తెలిసిన ఓటు హక్కు ఉన్న వారి చేత కూడా నాకు ఓటు వేయిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మీ
కొండేటి సురేష్

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620